మా కలం.. మీ గళం..

# మన గళం

దిన పత్రిక

RNI : APTEL/ 2017/74310

## ఓటర్లకు సౌకర్యంగా పోలింగ్ కేంద్రాలు



3లో..

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ  ఎడిటర్ : నంద కిషోర్  సంపుటి : 08  సంచిక : 126  శనివారం  25 - 10 - 2025  పేజీలు: 8  వెల: 4

# బస్సు ప్రమాదం దురదృష్టకరం

- అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నాం
- హెూం మంత్రి వంగలపూడి అనిత



మనగళం, కర్నూలు క్రైం: బస్సు ప్రమాదం దురదృష్టకరం అని రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత విచారం వ్యక్తం చేశారు. శుక్రవారం తెల్లవారుజామును కర్నూలు సమీపాన చిన్నటేకూరు వద్ద వేమూరి కావేరి ట్రావెల్స్ బస్ ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో 19 మంది మృతిగా 27 మంది గాయాలతో బయటపడ్డారు. హుటాహుటిని మంత్రులు వంగలపూడి అనిత, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా కర్నూలు వచ్చారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్ బాబు, టిటిడి బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్, తదితర ప్రజా ప్రతినిధులతో కలిసి వారు ఘటన స్థలాన్ని పరిశీలించారు. ఘటనకు సంబంధించిన వివరాలను డీఐజీ కోయ ప్రవీణ్, జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించారు. తదనంతరం కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో ఉన్న వ్యాస్ ఆడిటోరియం లో ప్రమాద ఘటనకు సంబంధించిన వివరాలను మంత్రులు తెలిపారు. ఈ సందర్భంగా హెూం శాఖ మంత్రి మాట్లాడుతూ ప్రైవేట్ ట్రావెల్స్ కు చెందిన వేమూరి కావేరి ట్రావెల్స్ బస్ నెంబర్ డీడీ 01ఎన్ 9490 హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్తున్న సమయంలో తెల్లవారుజామున 3 గంటల నుండి 3.15 సమయంలో ప్రమాదానికి గురి అవడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. ప్రాథమిక సమాచారం మేరకు ఎదురుగా వస్తున్న బైక్ ను ఢీకొని, 15 నుండి 20 మీటర్ల దూరం వరకు అలాగే తీసుకొని వెళ్లడం ద్వారా వచ్చిన స్పార్క్ వలన మంటలు చెలరేగి 19 మంది చనిపోవడం జరిగిందన్నారు. అందులో 17 మంది పెద్దవాళ్లు 2





2 లో..



## జన నాయక్ కర్పూరీ ఠాకూర్ కుటుంబంతో ప్రధాని భేటీ

మన గళం, న్యూ ఢిల్లీ అక్టోబర్ 24 : భారత రత్న, జన నాయక్ కర్పూరీ ఠాకూర్ జయంతి సందర్భంగా, ఆయన కుటుంబ సభ్యులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం కలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ కర్పూరీ ఠాకూర్ సేవలను స్మరించుకుంటూ, ఆయన కుటుంబ సభ్యులతో గడిపిన సమయం తనకు మరువలేనిదని ట్వీట్ చేశారు. "భారత రత్న జననాయక్ కర్పూరీ ఠాకూర్ జీ సమాజంలోని వెనుకబడిన మరియు

2 లో..

## పాకిస్థాన్‌కు మరో భారీ షాక్



- కునార్ నదిపై డ్యామ్ నిర్మాణంతో నీటి సరఫరా నిలిపివేయనున్న ఆఫ్ఘనిస్థాన్
- దేశీయ కంపెనీలతోనే వేగంగా పనులు
- పాకిస్థాన్‌పై తీవ్ర ప్రభావం

మన గళం, కాబూల్/ఇస్లామాబాద్, అక్టోబర్ 24 (శుక్రవారం): ఇప్పటికే భారత్‌తో జల వివాదాలతో సతమతమవుతున్న పొరుగు దేశం పాకిస్థాన్‌కు తాలిబన్ల పాలనలోని ఆఫ్ఘనిస్థాన్ గట్టి షాక్ ఇచ్చింది. పాకిస్థాన్‌కు ప్రవహించే కీలకమైన కునార్ నదిపై భారీ డ్యామ్‌ను నిర్మించి, నీటి ప్రవాహాన్ని నియంత్రించాలని నిర్ణయించింది. ఈ మేరకు డ్యామ్ నిర్మాణ పనులను వీలైనంత వేగంగా ప్రారంభించాలని తాలిబన్ సుప్రీం లీడర్ మౌల్వీ

2 లో..

## భారత సరిహద్దు దగ్గర కొత్త వైమానిక రక్షణ స్థావరాన్ని నిర్మిస్తున్న చైనా



మన గళం, న్యూఢిల్లీ, అక్టోబర్ 24 (శుక్రవారం): భారతదేశ సరిహద్దు సమీపంలో చైనా కొత్తగా వైమానిక రక్షణ స్థావరాన్ని నిర్మిస్తున్నట్లు శాటిలైట్ చిత్రాల ద్వారా వెల్లడైంది. ఈ నిర్మాణాలు 2020లో ఇరుదేశాల సైనికుల మధ్య ఘర్షణ జరిగిన ప్రాంతానికి సుమారు 110 కిలోమీటర్ల దూరంలో ఉన్నట్లు గుర్తించారు. చైనా ఈ కొత్త వైమానిక రక్షణ స్థావరాన్ని టిబెట్‌లోని పాంగోంగ్ సరస్సు తూర్పు భాగం ఒడ్డున నిర్మిస్తున్నది. ఈ స్థావరంలో కమాండ్ అండ్ కంట్రోల్ భవనాలు, బ్యారక్‌లు, రక్షణ వాహనాల కోసం షెడ్‌లు, మందుగుండు సామగ్రి నిల్వ ప్రాంతాలు, రాడార్ స్థావరాలు వంటి నిర్మాణాలు ఉన్నట్లు సమాచారం. వైమానిక రక్షణలో భాగంగా చైనా

2 లో..

## హైదరాబాద్-బెంగళూరు హైవే ప్రమాదంపై రాహుల్ గాంధీ దిగ్భ్రాంతి



మన గళం, న్యూ ఢిల్లీ, అక్టోబర్ 24 (శుక్రవారం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లాలో హైదరాబాద్-బెంగళూరు జాతీయ రహదారిపై బస్సులో అగ్ని ప్రమాదం జరిగి పలువురు అమాయక ప్రయాణికులు మరణించడంపై కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ విషాదకర ఘటనపై ఆయన తన 'ఎక్స్' (గతంలో ట్విట్టర్) ఖాతా

2 లో..

## అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వ లక్ష్యం

- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి





మనగళం, నంద్యాల టౌన్ : అభివృద్ధి, సంక్షేమం మా ఉమ్మడి ప్రభుత్వ లక్ష్యమని, సీఎం నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రం అన్నిరంగాల్లో ముందుకెలు తుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి పేర్కొన్నారు. అదేవిధంగా నంద్యాల జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగుతున్నా మన్నారు. నందికొట్కూరు, శ్రీశైలం, నంద్యాల, పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎంపీ పర్యటించారు. ఎంపీ నిధులతో చేపట్టిన మినరల్ వాటర్ ప్లాంట్లు, సిమెంట్ రోడ్లను ప్రారంభించారు. అదేవిధంగా మరికొన్ని అభివ-ద్ధి పనులకు ఎంపీ భూమి పూజ చేశారు. పగిద్యాల మండలం భాస్కా పురం గ్రామంలో రూ. 5 లక్షలతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్, జూపాడుబంగ్లా మండలం రామ సముద్రం గ్రామంలో రూ. 5

2 లో..



## ఏపీ లిక్కర్ స్కాం నిందితులకు దక్కని ఊరట

మన గళం, విజయవాడ, అక్టోబర్ 24 (శుక్రవారం): ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కాం కేసులో నింది తులకు విజయవాడలోని ఏసీబీ కోర్టులో చుక్కెదురైంది. అరెస్టయిన నిందితులు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లపై శుక్రవారం విచారణ చేపట్టిన న్యాయస్థానం వాటిని కొట్టివేసింది (డిస్మిస్ చేసింది). దీంతో జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్న ఏడుగురు నిందితులకు ప్రస్తుతానికి ఊరట దక్కలేదు. ఈ కేసులో అరెస్టయిన నిందితులు రాజ్ కసిరెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, సజ్జల శ్రీధర్ రెడ్డి, భూనేటి చాణక్య, బాలాజీ కుమార్ యాదవ్, నవీన్ కృష్ణ, వెంకటేశ్ నాయుడు గతంలో వేర్వేరుగా బెయిల్ పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై శుక్రవారం నాడు విజయవాడ ఏసీబీ కోర్టులో విచారణ జరిగింది. పిటిషన్లపై ఇరువర్గాల వాదనలు విన్న అనంతరం న్యాయస్థానం.. బెయిల్ పిటిషన్లను డిస్మిస్ చేస్తూ నిర్ణయం తీసుకుంది. దీంతో ఈ ఏడుగురు నిందితులు ఇంకా జైలులోనే రిమాండ్ ఖైదీలుగా ఉండనున్నారు.

## ప్రఖ్యాత ఎంసీజీలో మంత్రి నారా లోకేశ్

- క్రీడా రంగంలో పెట్టుబడులే లక్ష్యం - ఏపీ - విక్టోరియా క్రీడా సహకారంపై చర్చ



మన గళం, మెల్బోర్న్, అక్టోబర్ 24 (శుక్రవారం): ఆంధ్రప్రదేశ్‌లో క్రీడారంగ అభివృద్ధి, ముఖ్యంగా అమరావతిలో ప్రపంచ స్థాయి స్పోర్ట్స్ సిటీ నిర్మాణమే లక్ష్యంగా రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన శుక్రవారం చారిత్రాత్మక లిలిమెల్బోర్న్ క్రికెట్ గ్రౌండ్ (ఎంసీజీ)లిలిను సందర్శించి, క్రికెట్ విక్టోరియా ఎగ్జిక్యూటివ్‌లతో సమావేశమయ్యారు. ఈ భేటీలో, ఆంధ్రప్రదేశ్, విక్టోరియా మధ్య క్రీడా సంబంధాలను బలోపేతం చేసే అంశంపై ప్రధానంగా చర్చించారు. ఇరు ప్రాంతాల క్రీడాకారుల నైపుణ్యాన్ని పెంచేందుకు ఉమ్మడి శిక్షణా శిబిరాలు, స్నేహపూర్వక మ్యాచ్‌లు నిర్వహించే అవకాశాలను పరిశీలించాలని మంత్రి లోకేశ్ వారిని కోరారు. ఏపీలో క్రీడలకు ఉన్న ఆదరణ, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని ఆయన ఈ సందర్భంగా వివరించారు.

- ఆదాయాన్ని తెచ్చే ఎంసీజీ రెవెన్యూ

## జన నాయక్ కర్పూరీ ఠాకూర్ కుటుంబంతో ప్రధాని భేటీ

అణగారిన వర్గాల బలమైన గళంగా ఉన్నారు. వారి కుటుంబ సభ్యులను కలుసుకునే అవకాశం నాకు అవిస్మరణీయంగా ఉంటుంది," అని ప్రధాని తన అధికారిక 'ఎక్స్' (గతంలో ట్విట్టర్) ఖాతాలో పేర్కొన్నారు. బిహార్ మాజీ ముఖ్యమంత్రి అయిన కర్పూరీ ఠాకూర్, తన జీవితాన్ని సామాజిక న్యాయం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంకితం చేశారు. ఆయన పేదరికం, అసమానతలకు వ్యతిరేకంగా నిరంతరం పోరాడారు. ముఖ్యంగా వెనుకబడిన కులాలు, బడుగు బలహీన వర్గాల విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్ల కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయం. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఆయనకు దేశ అత్యున్నత పౌర పురస్కారం 'భారత రత్న'ను ప్రకటించింది. ప్రధానమంత్రి మోదీ కర్పూరీ ఠాకూర్ కుటుంబ సభ్యులతో భేటీ అయిన సందర్భంగా, వారికి పుష్పగుచ్ఛం అందించి, కొంత సమయం వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ భేటీకి సంబంధించిన చిత్రాలను కూడా ప్రధాని తన ట్వీట్‌లో పంచుకున్నారు. ఈ చిత్రాలలో ప్రధాని మోదీ, కర్పూరీ ఠాకూర్ కుమారుడు మరియు కుటుంబంలోని ఇతర సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడుతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. ప్రధాని మోదీ చేపట్టిన ఈ చర్య, కర్పూరీ ఠాకూర్ వారసత్వాన్ని గౌరవించడమే కాకుండా, సామాజిక న్యాయం పట్ల తమ ప్రభుత్వ నిబద్ధతను పునరుద్ఘాటించింది. కర్పూరీ ఠాకూర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, వెనుకబడిన వర్గాల సాధికారత కోసం తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఈ సందర్భంగా ప్రధాని కార్యాలయం ఒక ప్రకటనలో తెలియజేసింది.

## పాకిస్థాన్‌కు మరో భారీ షాక్

హిబతుల్లా అఖుంద్జాదా జల, ఇంధన మంత్రిత్వ శాఖను ఆదేశించారు. ఇరు దేశాల మధ్య ఇటీవలే జరిగిన భీకర సరిహద్దు ఘర్షణల్లో వందలాది మంది మరణించిన కొన్ని వారాలకే అఫ్గానిస్థాన్ ఈ సంచలన నిర్ణయం తీసుకోవడం గమనార్హం ఆఫ్ఘన్ జల, ఇంధన మంత్రిత్వ శాఖ ఈ విషయాన్ని ధ్రువీకరించింది. విదేశీ సంస్థల కోసం ఎదురుచూడకుండా, దేశీయ కంపెనీలతోనే ఒప్పందాలు కుదుర్చుకోవాలని సుప్రీం లీడర్ స్పష్టమైన ఆదేశాలిచ్చినట్లు సమాచార శాఖ ఉప మంత్రి ముహాజెర్ ఫరాహీ 'ఎక్స్' వేదికగా తెలిపారు. "భారత్ తర్వాత, ఇప్పుడు పాకిస్థాన్‌కు నీటి సరఫరాను పరిమితం చేసే వంతు ఆఫ్ఘనిస్థాన్‌కు వచ్చినట్లుంది" అని లండన్‌కు చెందిన ఆఫ్ఘన్ జర్నలిస్ట్ సామి యూసఫ్‌జాయ్ వ్యాఖ్యానించడం ఈ పరిణామం యొక్క తీవ్రతను తెలియజేస్తుంది.

**– పాకిస్థాన్‌పై తీవ్ర ప్రభావం**

ఆఫ్ఘనిస్థాన్‌లోని హిందూకుష్ పర్వతాల్లో పుట్టే 480 కిలోమీటర్ల పొడవైన కునార్ నది, పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోకి ప్రవేశించి కాబూల్ నదిలో కలుస్తుంది. కునార్ నదిపై డ్యామ్ నిర్మిస్తే, దాని ప్రభావం కాబూల్ నదిపై, ఆ తర్వాత సింధు నదిపై పడుతుంది. దీంతో పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వాతో పాటు పంజాబ్ ప్రావిన్స్‌లో కూడా సాగునీరు, తాగునీటి అవసరాలకు తీవ్ర సంక్షోభం తలెత్తే ప్రమాదం ఉంది. ఈ నిర్ణయంతో పాకిస్థాన్ తీవ్ర నీటి సంక్షోభంలో కూరుకుపోయే అవకాశం ఉంది.

**– 'జల సార్వభౌమత్వం'పై తాలిబన్ దృష్టి**

2021లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తాలిబన్లు తమ దేశ లిలి"జల సార్వభౌమత్వం"లిలిపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇంధన ఉత్పత్తి, సాగునీటి కోసం పొరుగు దేశాలపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడమే లక్ష్యంగా డ్యామ్‌ల నిర్మాణాన్ని వేగవంతం చేశారు. మరోవైపు, ఆఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్ మధ్య నీటి పంపకాలపై ఎలాంటి అధికారిక ఒప్పందం లేదు. ఈ ఏకపక్ష నిర్ణయాలు ప్రాంతీయంగా తీవ్ర నీటి సంక్షోభానికి దారితీయవచ్చని పాకిస్థాన్ గతంలోనే ఆందోళన వ్యక్తం చేసింది.

**– భారత్‌తో స్నేహం.. పాక్‌తో కయ్యం**

వారం రోజుల క్రితమే ఆఫ్ఘన్ విదేశాంగ మంత్రి మౌల్వీ ఆమిర్ ఖాన్ ముత్తాఖీ భారత్‌లో పర్యటించి, విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య జలవిద్యుత్ ప్రాజెక్టులు, డ్యామ్‌ల నిర్మాణంపై సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని నిర్ణయించారు. ఒకవైపు భారత్ సహాయంతో సల్మా



డ్యామ్, షహతూత్ డ్యామ్ ప్రాజెక్టులను చేపడుతూనే, మరోవైపు పాకిస్థాన్‌కు ప్రవహించే నీటిని నియంత్రించాలని తాలిబన్లు నిర్ణయించడం అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారింది.

## హైదరాబాద్-బెంగళూరు హైవే ప్రమాదంపై రాహుల్ గాంధీ దిగ్భ్రాంతి

ద్వారా స్పందిస్తూ, ప్రయాణికుల భద్రత విషయంలో ప్రభుత్వ రవాణా వ్యవస్థపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయని అన్నారు. "ఆంధ్రప్రదేశ్ (కర్నూలు)లోని హైదరాబాద్–బెంగళూరు హైవేపై బస్సులో జరిగిన అగ్నిప్రమాదంలో అమాయక ప్రజలు మృతి చెందడం అత్యంత దురదృష్టకరం, బాధాకరం. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన ప్రయాణికుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాను" అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

**– ప్రశ్నార్థకంగా మారిన రవాణా భద్రత**

దేశంలో తరచుగా జరుగుతున్న ఇటువంటి ప్రమాదాలు మన ప్రజా రవాణా భద్రతా వ్యవస్థలపై తీవ్ర ప్రశ్నార్థకాలను సృష్టిస్తున్నాయని రాహుల్ గాంధీ అభిప్రాయపడ్డారు. ప్రయాణికుల భద్రతే అత్యంత ముఖ్యమని నొక్కి చెబుతూ, వాహనాల నిర్వహణ బాధ్యతతో పాటు, ఇటువంటి ప్రమాదాలపై తక్షణమే జవాబుదారీతనం కచ్చితంగా నిర్ణయించాలని ఆయన డిమాండ్ చేశారు. కర్నూలు జిల్లాలో నిన్న రాత్రి హైదరాబాద్–బెంగళూరు హైవేపై ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో ఈ ఘోర అగ్ని ప్రమాదం జరిగింది. బస్సు ఒక కల్వర్టును ఢీకొట్టడంతో మంటలు చెలరేగి, బస్సు పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో సుమారు 20 మందికి పైగా ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. ఈ ఘటనపై అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## భారత సరిహద్దు దగ్గర కొత్త వైమానిక రక్షణ స్థావరాన్ని నిర్మిస్తున్న చైనా

క్షిపణులు ప్రయోగించే ట్రాన్స్‌పోర్టర్ ఎరెక్టర్ లాంచర్ వాహనాల కోసం ముడుచుకునే పైకప్పులతో బంకర్లను నిర్మిస్తున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చైనాకు చెందిన దీర్ఘ శ్రేణి హెచ్‌క్యూ 9 సర్ఫేస్–టు–ఎయిర్ క్షిపణి వంటి వ్యవస్థలను దాచడం, వాటికి రక్షణ కల్పించడం కోసం ఈ కాంక్రీట్ షెల్టర్లను చైనా నిర్మించినట్లు నిఘా అధికారులు భావిస్తున్నారు.

**– అమెరికన్ సంస్థ గుర్తింపు**

భారత సరిహద్దులో చైనా నిర్మిస్తున్న ఈ కొత్త వైమానిక రక్షణ స్థావరాన్ని తొలుత అమెరికాకు చెందిన జియో ఇంటెలిజెన్స్ సంస్థ ఆల్‌సోర్స్ అనాలిసిస్ పరిశోధకులు గుర్తించారు. అలాగే గార్ కౌంటీ వద్ద ఉన్న మరో కాంప్లెక్స్ నిర్మాణాన్ని కూడా ఈ సంస్థ పసిగట్టింది. ఇది ఎల్‌ఏసీకి (వాస్తవ నియంత్రణ రేఖ) సుమారు 65 కిలోమీటర్ల దూరంలో ఉన్నది.

**– న్యోమా ఎయిర్‌ఫీల్డ్‌కు ఎదురుగా నిర్మాణం**

భారత్ ఇటీవల అప్‌గ్రేడ్ చేసిన న్యోమా ఎయిర్‌ఫీల్డ్‌కు ఎదురుగా చైనా ఈ కొత్త వైమానిక రక్షణ స్థావరాన్ని నిర్మించినట్లు శాటిలైట్ చిత్రాల ద్వారా వెలుగులోకి వచ్చింది. సరిహద్దుల్లో బలగాల ఉపసంహరణ కోసం ఇరు దేశాల మధ్య చర్చలు జరుగుతున్నప్పటికీ, చైనా ఈ తరహా సైనిక మౌలిక సదుపాయాలను వేగంగా నిర్మిస్తుండటం గమనార్హం.న్యూఢిల్లీ, అక్టోబర్ 24 (శుక్రవారం): భారతదేశ సరిహద్దు సమీపంలో చైనా కొత్తగా వైమానిక రక్షణ స్థావరాన్ని నిర్మిస్తున్నట్లు శాటిలైట్ చిత్రాల ద్వారా వెల్లడైంది. ఈ నిర్మాణాలు 2020లో ఇరుదేశాల సైనికుల మధ్య ఘర్షణ జరిగిన ప్రాంతానికి సుమారు 110 కిలోమీటర్ల దూరంలో ఉన్నట్లు గుర్తించారు. చైనా ఈ కొత్త వైమానిక రక్షణ స్థావరాన్ని టిబెట్‌లోని పాంగోంగ్ సరస్సు తూర్పు భాగం ఒడ్డున నిర్మిస్తున్నది. ఈ స్థావరంలో కమాండ్ అండ్ కంట్రోల్ భవనాలు, బ్యారక్‌లు, రక్షణ వాహనాల కోసం షెడ్‌లు, మందుగుండు సామగ్రి నిల్వ ప్రాంతాలు, రాడార్ స్థావరాలు వంటి నిర్మాణాలు ఉన్నట్లు సమాచారం. వైమానిక రక్షణలో భాగంగా చైనా

క్షిపణులు ప్రయోగించే ట్రాన్స్‌పోర్టర్ ఎరెక్టర్ లాంచర్ వాహనాల కోసం ముడుచుకునే పైకప్పులతో బంకర్లను నిర్మిస్తున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చైనాకు చెందిన దీర్ఘ శ్రేణి హెచ్‌క్యూ 9 సర్ఫేస్–టు–ఎయిర్ క్షిపణి వంటి వ్యవస్థలను దాచడం, వాటికి రక్షణ కల్పించడం కోసం ఈ కాంక్రీట్ షెల్టర్లను చైనా నిర్మించినట్లు నిఘా అధికారులు భావిస్తున్నారు.

**– అమెరికన్ సంస్థ గుర్తింపు**

భారత సరిహద్దులో చైనా నిర్మిస్తున్న ఈ కొత్త వైమానిక రక్షణ స్థావరాన్ని తొలుత అమెరికాకు చెందిన జియో ఇంటెలిజెన్స్ సంస్థ ఆల్‌సోర్స్ అనాలిసిస్ పరిశోధకులు గుర్తించారు. అలాగే గార్ కౌంటీ వద్ద ఉన్న మరో కాంప్లెక్స్ నిర్మాణాన్ని కూడా ఈ సంస్థ పసిగట్టింది. ఇది ఎల్‌ఏసీకి (వాస్తవ నియంత్రణ రేఖ) సుమారు 65 కిలోమీటర్ల దూరంలో ఉన్నది.

**– న్యోమా ఎయిర్‌ఫీల్డ్‌కు ఎదురుగా నిర్మాణం**

భారత్ ఇటీవల అప్‌గ్రేడ్ చేసిన న్యోమా ఎయిర్‌ఫీల్డ్‌కు ఎదురుగా చైనా ఈ కొత్త వైమానిక రక్షణ స్థావరాన్ని నిర్మించినట్లు శాటిలైట్ చిత్రాల ద్వారా వెలుగులోకి వచ్చింది. సరిహద్దుల్లో బలగాల ఉపసంహరణ కోసం ఇరు దేశాల మధ్య చర్చలు జరుగుతున్నప్పటికీ, చైనా ఈ తరహా సైనిక మౌలిక సదుపాయాలను వేగంగా నిర్మిస్తుండటం గమనార్హం.

## అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వ లక్ష్యం

లక్షలతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్, మండల కేంద్రమైన పాములపాడు ఎస్. సి కాలనీలో రూ. 5 లక్షలతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్ ను ఎంపీ ప్రారంభించారు. అదేవిధంగా మహానంది మండలం శ్రీనగర్ గ్రామంలో రూ. 5లక్షలతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్, కొండజూటూరులో రూ. 5 లక్షలతో నిర్మించిన ఆర్ ఓ ప్లాంట్లను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. అదేవిధంగా నంద్యాల ఎన్‌జీఓ కాలనీలో ఏరో కిడ్స్ మాడల్ స్కూల్ ను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రారంభించారు. పాణ్యం మండలం మద్దూరు గ్రామం లో రూ. 5లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డు, మండల కేంద్రం పాణ్యంలోని దొంగు రస్తా రూ. 9 లక్షలతో పూర్తి చేసిన సిమెంట్ రోడ్డు ను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రారంభించారు. కార్యక్రమాల్లో రైల్వే జోనల్ వినియోగదారుల సలహా కమిటీ మెంబర్ తరిగోపుల నాగేశ్వరావు, బీ ఎస్ ఎన్ ఎస్ టెలికామ్ సంస్థ సలహా కమిటీ సభ్యులు కురువ రమేష్, పాణ్యం శ్రీనివాస యాదవ్, సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి, పాములపాడు టీడీపీ నాయకులు గాండ్ల రవి, గాండ్ల సురేష్, కే వెంకటేశ్వర్లు, టేకూరి సాయి, అన్వర్ బాషా, పాములపాడు సర్పంచ్ భాగ్యమ్మ, రాజశేఖర్, కురువ ఎల్లయ్య, సాయికుమార్, మిట్టకందాల చింతల కుమార్, పాణ్యం మండలం మద్దూరు గణపం పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బస్సు ప్రమాదం దురదృష్టకరం

చిన్నపిల్లలు ఉన్నారని, వీరు చనిపోవడం చాలా దురదృష్టకరమైన విషయం అన్నారు. ప్రమాద ఘటన తెల్లవారుజామున 3 గంటల నుండి 3.15 గంటల మధ్యలో జరిగిన తర్వాత 3.21 గంటలకు స్థానిక సీఐకు సమాచారం వచ్చిన వెంటనే పోలీస్, అగ్నిమాపక శాఖ వారు వెంటనే ప్రమాద ఘటన స్థలం వద్దకు వచ్చి రెస్క్యూ ఆపరేషన్ మొదలుపెట్టారన్నారు. ప్రమాదఘటన గురించి సమాచారం వచ్చిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, డీజీపీ, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులకు సమాచారం చేరవేశారన్నారు. ఘటన గురించి ప్రజా ప్రతినిధులకు తెలిసిన వెంటనే ఉదయం 6.30 గంటలకు ఘటన స్థలం వద్దకు చేరుకొని రెస్క్యూ ఆపరేషన్ కి సహాయ సహకారాలు అందించారన్నారు. బస్సులో మొత్తం 39 మంది పెద్దవాళ్లు, 4 చిన్నపిల్లలు, ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ఉన్నారన్నారు. ఈ గుర్తు తెలియని వ్యక్తులు ఆరంగర్ చౌరస్తా దగ్గర ఎక్కడం జరిగిందని, అందులో ఒక్కరు దిగిపోయారన్నారు. ప్రమాదం జరిగిన సమయంలో ఎక్స్ట్రా ఉన్న డ్రైవర్ వెనుక భాగంలో ఉన్న ఎగ్జిట్ డోర్ ను పగలగొట్టడం ద్వారా ప్రయాణికులు వారికి వారే రెస్క్యూ ఆపరేషన్ చేసుకొని కొంతమంది ప్రయాణికులు బయటికి రావడం జరిగిందన్నారు. 23 మంది పెద్దవాళ్లు, 2 పిల్లలు, 2 డ్రైవర్లు మొత్తం కలిపి 27 మంది ప్రయాణికులు ప్రమాదం నుండి తప్పించుకొని సురక్షితంగా బయటికి రావడం జరిగిందన్నారు. గాయాలైన వారికి ట్రీట్మెంట్ అందిస్తున్నారన్నారు. అదే విధంగా 17 మంది పెద్దవాళ్లు, 2 చిన్నపిల్లలు మొత్తం కలిపి 19 మంది చనిపోయారన్నారు. ఇందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన వారు 6 మంది, వీరిలో బాపట్ల కి సంబంధించిన ధాత్రి, నెల్లూరు కి సంబంధించిన ఒక కుటుంబంలో రమేష్, అనుజయతోపాటు వారి





పిల్లలు శశాంక్, మౌనత, కోనసీమ నుండి శ్రీనివాసరెడ్డి ఉన్నారన్నారు.

బస్సు ప్రమాద ఘటన హృదయ విదారకం: రవాణా శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఘటన హృదయ విదారకమని పేర్కొన్నారు. కొత్తగా వచ్చిన బస్ లకు అన్నిటిలోనూ ఆటోమేటిక్ గా ఫైర్ అలారం సిస్టం ఎనేబుల్ చేస్తున్నామని, తీసుకోవాల్సిన సేఫ్టీ మెజర్స్ అన్నీ తీసుకుంటున్నామన్నారు. ప్రమాదానికి గురైన బస్సు 7 సంవత్సరాల బస్ కాబట్టి ఇందులో ఫైర్ అలారం సిస్టం లేదన్నారు. హైవేల మీద ఈ విధంగా అగ్నికి సంబంధించి ఇది 3 వ ఇన్సిడెంట్ అన్నారు. ఈ అంశం పై తెలంగాణ, కర్ణాటక రవాణా శాఖ మంత్రులతో నూతన గైడ్లైన్స్ వేసుకుని వచ్చే విధంగా చర్చించడం జరిగిందని, మినిస్టరీ ఆఫ్ రోడ్ ట్రాన్స్ పోర్ట్, హైవేస్ ప్రతినిధులతో మాట్లాడి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. బస్సులో వివిధ రకాల రాష్ట్రలకు సంబంధించిన వారు ప్రయాణం చేస్తున్నారని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెంది మరణించిన 6 మంది ప్రయాణికులకు ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా, క్షతగాత్రులకు 2 లక్షల రూపాయలను సీఎం చంద్రబాబు ప్రకటించడం జరిగిందన్నారు. అదే విధంగా కర్ణాటక తెలంగాణ రాష్ట్రాల మంత్రులతో మాట్లాడామని, వారు కూడా మనం ఇచ్చే విధంగానే ఎక్స్‌గ్రేషియా ప్రకటిస్తున్నారన్నారు. తమిళనాడు, ఒరిస్సా, బీహార్ రాష్ట్రాలకు సంబంధించిన వారికి కూడా ఇదేవిధంగా ఎక్స్‌గ్రేషియా వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.

## ప్రఖ్యాత ఎంసీజీలో మంత్రి నారా లోకేశ్

**మోడల్‌పై ఆసక్తి**

ఎంసీజీ కేవలం క్రికెట్ మ్యాచ్‌లకే పరిమితం కాకుండా, ఏడాది పొడవునా ఆదాయం ఆర్జించే విధానం తనను ఎంతగానో ఆకట్టుకుందని మంత్రి లోకేశ్ తెలిపారు. మైదానంలో ఎలాంటి క్రీడా కార్యకలాపాలు లేనప్పుడు కూడా, ఇక్కడి కన్వెన్షన్, బాంకెట్ హాళ్లు నిత్యం కార్యక్రమాలతో నిండి ఉంటాయని తెలుసుకుని ఆశ్చర్యపోయినట్లు చెప్పారు. ఈ స్టేడియం ద్వారానే విక్టోరియా ప్రభుత్వానికి పర్యాటకం, పన్నుల రూపంలో ఏటా 1.3 బిలియన్ ఆస్ట్రేలియన్ డాలర్ల ఆదాయం వస్తోందని అధికారులు వివరించినట్లు పేర్కొన్నారు. క్రీడలు కేవలం యువతకు స్ఫూర్తినివ్వడమే కాకుండా, ఆర్థిక వ్యవస్థలను కూడా బలోపేతం చేస్తాయని లోకేశ్ ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. ఇదే తరహాలో అమరావతిలో ప్రపంచ స్థాయి స్పోర్ట్స్ సిటీని అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. అమరావతి స్పోర్ట్స్ సిటీ నిర్మాణాన్ని వేగవంతం చేయడమే కాకుండా, క్రీడారంగాన్ని బలోపేతం చేసేందుకు తమ రోడ్‌మ్యాప్‌ను మంత్రి లోకేశ్ వివరించారు. ఇందులో భాగంగా ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్‌తో భాగస్వామ్యం ఏర్పాటు చేసుకోవడం, అత్యాధునిక హై–పర్‌ఫార్మెన్స్ అకాడమీలను నెలకొల్పడం వంటి అంశాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# కల్లూరు స్మశాన వాటికలో ముళ్ళ పొదలను తొలగించాలి

మనగళం, కర్నూలు కార్పొరేషన్: కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలోని 33 వ వార్డు కల్లూరు స్మశాన వాటిక లో ఏపుగా పెరిగిన ముల్లకంపలు ముళ్లపొదలను తొలగించాలని సిపిఎం నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో జరిగిన ఓపెన్ ఫోరం కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు కే సుధాకరప్ప, కల్లూరు సిపిఎం కార్యదర్శి జే శ్రీనివాసులు మాట్లాడుతూ కల్లూరు లో ఉండే స్మశానం వివిధ కాలనీలలో చనిపోయిన వారి దహన సంస్కారాలు ఇక్కడే జరుగుతాయని తెలిపారు. శవాన్ని ఎక్కడ దాహనం చేయాలో, ఎక్కడ పాతిపెట్టాలో తెలియని పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. స్మశానం మొత్తం ముళ్ళపొదలతో నిండి ఉందని, అడుగు తీసి అడుగు వేయాలంటే కూడా వేయలేని పరిస్థితి ఉందన్నారు. దహన సంస్కారాలకు వచ్చిన ప్రజలు బంధువులు ఎక్కడ నిలబడాలో తెలియని పరిస్థితి నెలకొందని, అధికారులు స్పందించి ముళ్ల పొదలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హంద్రీ నది వెంట ప్రహరీ నిర్మించాలని కోరారు.



# బస్సు ప్రమాదంపై ప్రగాఢ దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే కోట్ల

మన గళండోన్ కర్నూలు జిల్లాలో జరిగిన భయానక బస్సు ప్రమాదంపై డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ప్రగాఢమైన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోవడం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, మృతుల కుటుంబ సభ్యులకు తన హృదయపూర్వక సానుభూతిని తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. అదేవిధంగా, ప్రమాదంలో మృతులైన మరియు గాయపడిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించి, వారికి అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని తెలిపారు. ఇటువంటి విషాద ఘటనలు మళ్లీ జరగకుండా రవాణా శాఖ అధికారులు తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రజల ప్రాణాలు అత్యంత విలువైనవని గుర్తుచేస్తూ, భద్రతా ప్రమాణాల్లో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకూడదని కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు.




# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు నివాళులర్పించిన బిజెపి నాయకులు

మన గళం డోన్ హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు చిన్నటేకూరు దగ్గర ఘోర రోడ్డు ప్రమాదానికి గురై దాదాపు 20 మంది మృతిచెందడం, పలువురు తీవ్రంగా గాయపడటం చాలా విచారకరం మరియు హృదయవిదారకం.ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారందరికీ భారతీయజనతా పార్టీ తరపున ఘనమైన నివాళులు అర్పిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యం, శాంతి మరియు సహనం ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాము. ఈ అకాల మరణాలు ఎన్నో కుటుంబాలను కుదిపేశాయి, వారిపై పడిన దుఃఖాన్ని వర్ణించలేం. ఈ సందర్భంగా బీజేపీ డోన్ నియోజకవర్గం నాయకులులి , భారతీయజనతా పార్టీ రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు కొత్తకాపు హేమసుందర్ రెడ్డి గారు మరియు విశ్వకర్మ ఇంప్లిమెంటేషన్ మెంబర్ ఆర్మీ రామయ్యా, బీజేపీ పార్టీ నాయకులు ముదిరాజ్ లక్ష్మి నారాయణ, బీజేపీ సీనియర్ నాయకుడు ఉమ్మాజి రావ్, హరినాయుడు, .శేఖర్ బాబు మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారు తెలిపారు."ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ప్రభుత్వం మరియు రవాణా శాఖ మరింత కఠినమైన భద్రతా చర్యలు తీసుకోవాలి.రోడ్లపై ప్రయాణిస్తున్న ప్రతి ఒక్కరి ప్రాణం అమూల్యమని గుర్తించి, ఇటువంటి విషాద



సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము."

# ఎల్ఆర్‌యస్ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి

**– నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**



మన గళం : నగరపాలక సంస్థ నగర పరిధిలోని అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణ (ఎల్ఆర్‌యస్) పథకానికి సంబంధించి వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పట్టణ ప్రణాళిక విభాగ అధికారులు, ప్లానింగ్ సెక్రటరీలతో సమావేశం నిర్వహించారు. అంతకుముందు "ఓపెన్ ఫోరం" కార్యక్రమంలో ప్రజల నుండి పలు ఫిర్యాదులను స్వీకరించి, సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఎల్ఆర్‌యస్ పథకం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ముగిసినందున, వచ్చిన 1,800 దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించాలని సూచించారు. అక్రమ నిర్మాణాలపై తీసుకున్న చర్యల వివరాలతో సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, డిసిసి వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, సూపరింటెండెంట్ సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్లకు సౌకర్యంగా పోలింగ్ కేంద్రాలు

**– అదనంగా 60 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు – కర్నూలు కార్పొరేషన్ కమిషనర్ విశ్వనాథ్**

మనగళం, కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు నియోజకవర్గంలో ఓటర్లు సౌకర్యవంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా అదనపు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. శుక్రవారం నగరపాలక కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. కర్నూలు నియోజకవర్గంలో ఇప్పటికే ఉన్న 258 పోలింగ్ కేంద్రాలకు అదనంగా మరో 60 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు రూపొందించిన ప్రతిపాదనలపై ఆర్వో చర్చించారు. గతంలో ఓటర్ల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, ఒక్కో పోలింగ్ బూత్‌లో 1,200 మంది వరకు ఓటర్లు ఉండేలా అధికారులు, బీఎల్వోలు సంయుక్తంగా 60 పోలింగ్ బూత్‌లను గుర్తించామన్నారు. వీటిపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 27 లోపు తెలియజేయాలని సూచించారు. అందరి ఆమోదంతోనే ఎన్నికల సంఘానికి నూతన పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలు పంపిస్తామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ధనుంజయ, సూపరింటెండెంట్ సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి




మనగళం, కర్నూలు క్రైం : కర్నూలు నగర సమీపాన బస్సు ప్రమాదంలో మృతి చెందినవారి కుటుంబాలను ఆదుకోవాలనిమాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ సభ్యులు సుధాకర్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కర్నూలు సమీపంలోని చిన్నటేకూరు వద్ద శుక్రవారం తెల్లవారుజామున జరిగిన బస్సు ప్రమాదంలో మృతి చెందిన, గాయపడిన క్షతగాత్రులను జిల్లా కాంగ్రెస్ నాయకుల బృందం పరామర్శించింది. ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ కు వెళ్లి నాయకులు క్షతగాత్రులను పరామర్శించి ప్రమాదానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సుధాకర్ బాబు మాట్లాడుతూ బస్సు ప్రమాదం విచారకరమన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలువాలని, ఒక్కొక్కరికి రూ. 50 లక్షలు చొప్పున అందజేసి ఆదుకోవాలని కోరారు. వోల్వ హై స్పీడ్ బస్సులలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇప్పటికైనా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించి ముమ్మరంగా తనిఖీలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎస్సీ బజారన్న, జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, ఐ ఎన్ టీయూసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి బాషా, సిటీ అధ్యక్షులు ఆర్ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ ఆధార్ సెంటర్ ను ప్రారంభించిన జడ్జీ

మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు నగర పరిధిలోని బంగారు పేటలో ఏర్పాటు చేసిన స్పెషల్ ఆధార్ సెంటర్ ను శుక్రవారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, జడ్జి లీలా వెంకట శేషాద్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ఆధార్ కార్డు లేని అనాథ పిల్లల కోసం ఈ సెంటర్ ను ఏర్పాటు చేశామన్నారు. సాథి కమిటీ ద్వారా గుర్తించిన అనాథ పిల్లలకు ఈ సెంటర్ ద్వారా ఆధార్ కార్డులు ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. విద్య, వైద్యం, ప్రభుత్వం పథకాల లబ్ధి పొందుటకు తల్లిదండ్రులు లేని అనాథలను ఈ స్పెషల్ డ్రైవ్ లో గుర్తించారని తెలిపారు. వీరందరికీ మొదట మున్సిపల్, రెవెన్యూ అధికారుల సహాయంతో జనన ధ్రువీకరణ పత్రాలు ఇప్పించడం జరిగిందన్నారు. అనంతరం ఈ స్పెషల్ ఆధార సెంటర్లో ఆధార్ కార్డులు ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ మెంబర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు, బచ్పన్



బచావో ఆందోళన్ చైల్డ్ రైట్స్ ఎన్జీవో మౌనిక, అంగన్వాడీ వర్కర్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్లను పకడ్బందీగా నిర్వహించాలి

**– నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

మనగళం, కర్నూలు కార్పొరేషన్ : నగరంలోని అన్న క్యాంటీన్లను పకడ్బందీగా నిర్వహించాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. భోజన నాణ్యత, పరిశుభ్రత తదితర అంశాలను సమీక్షించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందేలా చూడాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. అన్న క్యాంటీన్లపై ఫిర్యాదులను రానియొద్దని, ప్రజలు సంతృప్తి చెందే విధంగా సేవలు అందించాలని సూచించారు. పర్యవేక్షక నోడల్ అధికారులు, నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. అనంతరం కమిషనర్ గాయత్రీ ఎస్టేట్ కూడలి వద్ద కుదింపునకు ప్రతిపాదనలు ఉన్న ప్రాంతాన్ని పరిశీలించారు. రహదారి విస్తరణ, ట్రాఫిక్ సౌకర్యం, భద్రతా అంశాలపై అధికారులు చర్చించారు. కుదింపు ప్రక్రియలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈ మనోహర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి అంచనాలు మెరుగు:

మనగళం, న్యూఢిల్లీ, అక్టోబర్ 24, 2025 : భారతదేశ స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) వృద్ధి రేటుపై అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు ఆశాజనకమైన ప్రకటనలు చేశాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2025-26) గాను భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి అంచనాలను పలు సంస్థలు పెంచాయి. గతంలో చేసిన అంచనాలతో పోలిస్తే, ఈ వృద్ధి రేటు 6.7 శాతం నుండి 6.9 శాతం మధ్య నమోదయ్యే అవకాశం ఉందని తాజా నివేదికల్లో వెల్లడించాయి. దేశీయ వినియోగం పెరగడం, పెట్టుబడులు పుంజుకోవడం, ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు సత్ఫలితాలను ఇవ్వడం వంటి అంశాలు ఈ సానుకూల వృద్ధికి ప్రధాన కారణాలుగా ఈ సంస్థలు పేర్కొన్నాయి. ప్రపంచ ఆర్థిక అనిశ్చితుల మధ్య కూడా భారత ఆర్థిక వ్యవస్థ పటిష్ఠంగా నిలబడటం పట్ల మదుపరులలో (పెట్టుబడిదారులలో) విశ్వాసం మరింత పెరిగింది.

# నేషనల్ హైవే అథారిటీ అధికారులపై కేసు నమోదు చేయాలి సిపిఐ

మన గళం, డోన్ ప్రైవేట్ ట్రావెల్స్ వోల్వా బస్సు యాక్సెంట్ లో జరిగిన ఘోర ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) డోన్ మండల సమితి పక్షాన ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ... సానుభూతిని ప్రకటిస్తున్నాము... ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ హైదరాబాదు నుండి బెంగళూరుకు పోయే కావేరి ట్రావెల్స్ బస్సు తెల్లవారుజామున3.30 గంటల సమయంలో కర్నూలు జిల్లా కల్లూరు మండలం పరిధిలో దాదాపుగా 44 మంది ప్రయాణిస్తున్నారు స్కూటరు డి కొనడంతో 300 మీటర్ల దూరం వరకు స్కూటర్ ఈడ్చుకపోవడంతో స్పార్క్ తో మంటల బస్ దగ్ధమై నిద్రలో ఉన్న ప్రయాణికులు అంతా మాడి మసి అంటుకున్న కూడా డ్రైవర్ నిర్లక్ష్యంగా డోర్ తీసుకొని పారిపోయాడు కానీ ఎమర్జెన్సీ డోర్ తీసి ఉంటే అంతమంది చనిపోయేవారు కాదని వారి ఆగ్ర వ్యక్తం చేశారు రాత్రి వేళలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు ఒక్కరు మించి ఒకరు అతివేగంతో బస్సులు నడపడం వల్ల అమాయక ప్రజలు ప్రాణాలు గాలిలో పోతున్నాయి వాటిని ఆరికట్టే అధికారులు సూచి చూడనట్లు ఉంటున్నారు నేషనల్ హైవే రోడ్డు కర్నూలు నుంచి గుత్తి వరకు రోడ్లన్నీ పాడైపోయినాయి గుంతలు గుంతలు గా ఉన్నాయి భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో అమగతాడు టోల్ ప్లాజా దగ్గర మేనేజర్ గారికి వినతి పత్రం కూడా ఇవ్వడం జరిగింది అయినా నేషనల్ హైవే అధికారులు కానీ టోల్గేట్ యజమాన్యం గాని తూతూ మంత్రంగా పని చేపడుతున్నారు తప్ప రోడ్లన్నీ పాడైపోయిన అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు అందుకోసమే ఇలాంటి ప్రమాదాలు జరుగుతా ఉన్నాయి ప్రైవేట్ ట్రావెల్స్ యజమాని పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని అడ్డు అదుపు లేకుండా డ్రైవింగ్ చేస్తున్న డ్రైవర్లకు కూడా



అలాంటి వారికి లైసెన్సులు రద్దు చేయాలని సిపిఐ పార్టీగా డిమాండ్ చేస్తున్నాం ప్రయాణికుల సేఫ్టీకి సంబంధించిన నిబంధనలు తుంగలో తొక్కి విచ్చలవిడిగా ప్రయాణికుల నుండి ఆర్థిక దోపిడీ చేస్తూ ప్రయాణికుల మరణాలకు కారణమైన ప్రైవేట్ ట్రావెల్స్ లైసెన్స్ ను రద్దు చేయాలి. మంత్రులు, ఎమ్మెల్యేలు టోల్ ప్లాజా సిబ్బంది ధనార్జనే ధ్యేయంగా ప్రయాణికుల నుండి జలగల మాదిరిగా రక్తం తాగి వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ ప్రయాణికుల ప్రాణాలకు రక్షణ కల్పించడంలో లేదు తక్షణమే టోల్ ప్లాజా వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. మరణించిన ప్రయాణికులకు కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించాల్సిందే నిబంధనలు పాటించని ప్రైవేట్ ట్రావెల్స్ ను తక్షణమే లైసెన్సులు రద్దుచేసి బస్సులను సీజ్ చేయాలి. ప్రైవేట్ ట్రావెల్స్ పై తక్షణమే కేసులు నమోదు చేయాలి. ఆర్టిఏ అధికారులు ఇప్పటికైనా మామూళ్ల మత్తు వదిలి ప్రయాణికుల ప్రాణాలకు రక్షణ కల్పించాలి.

# పత్తికొండలో పీఆర్‌సీఎస్ కొత్త భవన శంకుస్థాపన





మన గళం, పత్తికొండ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమంలో పత్తికొండ శాసన సభ్యులు శ్రీ కేఈ శ్యామ్ కుమార్ గారు పాల్గొని, దాదాపు ?25.50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించబోయే నూతన భవనంకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ు రైతుల సంక్షేమం, సహకార సంఘాల బలోపేతం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రైతులకు మరింత సదుపాయాలు అందించే దిశగా ఇది ఒక కీలక అడుగని ఆయన పేర్కొన్నారు..

# ప్రకృతి వ్యవసాయం లాభాదాయకం

మనగళం, నంద్యాల టౌన్ : ప్రకృతి వ్యవసాయం లాభాదాయకమని, ఆ దిశగా రైతులు ముందుకు సాగాలని డీపీఎం శ్రీనివాసులు సూచించారు. నంద్యాల జిల్లా ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు నిర్వాహణ విభాగం ఆధ్వర్యంలో జాతీయ ప్రకృతి వ్యవసాయ విధానం నేపథ్యంలో "రైతు మాస్టర్ ట్రైనర్స్ (ఎఫ్ఎంటీ) గుర్తింపు శిక్షణ" కార్యక్రమం అక్టోబర్ 23, 24 తేదీలలో నిర్వహించారు. రెండవ రోజు శుక్రవారం శిక్షణ కార్యక్రమంలో ఎంపిక చేసిన రైతు మాస్టర్ ట్రైనర్స్‌కు 6 నుండి 10 మంది ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ (ఐసీఆర్పీఎస్)ను మ్యాప్ చేశారు. వీరు తమ సొంత పొలాల్లో ప్రకృతి వ్యవసాయ మోడల్స్ ఏర్పాటు చేసి, నేర్చుకున్న పద్ధతులను ఇతర రైతులకు శిక్షణ రూపంలో అందించనున్నారు. అదనంగా లీడ్ ఫార్మర్స్‌ను ఎంపిక చేసి, వారి పొలాల్లో కూడా మోడల్స్ ఏర్పాటు చేయడం ద్వారా ప్రకృతి వ్యవసాయ మోడల్స్ సంఖ్యను పెంచే లక్ష్యంతో అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ సందర్భంగా డీపీఎం శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విధానం రైతులకు తక్కువ పెట్టుబడితో స్థిరమైన నిరంతర ఆదాయం కల్పించడమే లక్ష్యం అని పేర్కొన్నారు. అడిషనల్ డీపీఎం అబ్దుల్ సలాం మాట్లాడుతూ "ప్రకృతి వ్యవసాయ విస్తరణలో మండల, గ్రామ సమాఖ్యలు కీలక పాత్ర పోషించాలనే దృష్టితో సప్తసూత్రాలను పాటించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అవసరమైన ఆర్థిక




సహాయాన్ని సెర్ప్ ద్వారా లోన్ రూపంలో పొందవచ్చని" తెలిపారు. అలాగే ప్రకృతి పద్ధతిలో సాగు చేసిన ఉత్పత్తులకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉండడం వల్ల రైతులు అధిక ఆదాయం పొందగలరని, ప్రతి మహిళ తమ ఇంటి పరిసరాల్లో కిచెన్ గార్డెన్స్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా రసాయన రహిత ఆహారం తీసుకుని ఆరోగ్యంగా జీవించవచ్చని సూచించారు. జిల్లా స్థాయి ఎన్ఎఫ్ఎస్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# అబ్జర్వేషన్ హోమ్ తనిఖీ



మనగళం, కర్నూలు సిటీ : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జడ్జి బి.లీలా వెంకట శేషాద్రి శుక్రవారం కర్నూలులోని అబ్జర్వేషన్ హోమ్ ఫర్ బాయ్స్ ను తనిఖీ చేశారు. రిజిస్టర్ లను పరిశీలించి పిల్లలకు అందిస్తున్న ఆహారాన్ని తనిఖీ చేశారు. అక్కడ ఉన్న పిల్లలకు ఎవరికైనా న్యాయ వాది లేకుంటే ఉచిత న్యాయ వాదిని నియమించి కేసులను పరిష్కరిస్తామని ఈ సందర్భంగా జడ్జి బి.లీలా వెంకట శేషాద్రి తెలిపారు. అనంతరం అదే కాంపౌండ్ లోని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ కార్యాలయాన్ని సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. వివేధించబడిన బాలలకు సంబంధించిన చట్టాలను, ఉచిత న్యాయ సహాయం తదితర విషయాలను ఈ సందర్భంగా జడ్జి వివరించారు. పిల్లలు లీగల్ సర్వీసెస్ యాక్ట్ 1987 ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందుటకు అర్హులని తెలిపారు. ఈ కార్యక్రమంలో అబ్జర్వేషన్ హోమ్ సూపరింటెండెంట్ హుస్సేన్ బాషా, సిడబ్ల్యూసీ చైర్మన్ జుబేదాబేగం, జూవే నైల్ జస్టిస్ బోర్డు చైర్మన్ అపర్ణ, మెంబెర్స్ సునీత మాధవి ఆయా సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జనసేన జోక్యంతో తర్లుపాడుకు తీరిన బస్సుల కొరత.

మనగళం, ఉమ్మడి ప్రకాశం జిల్లా, మార్కాపురం నియోజక వర్గం పరిధిలో ఉన్న తర్లుపాడు మండలంలో పలు గ్రామాల ప్రజలు ఆర్.టి.సి బస్సులు పూర్తి స్థాయిలో లేని కారణంగా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటూ ఉన్నారు. ఈ సమస్య గత ప్రభుత్వ హయాంలో ఉన్నప్పటికీ అప్పటి పాలకులు పట్టించుకున్న దాఖలాలు లేవు. ఈ నేపథ్యంలో ఉమ్మడి కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత ఒకవైపు టీడీపీ నాయకులు, మరో వైపు జనసేన పార్టీ నాయకులు స్థానిక సమస్య లను పరిష్కరించేందుకు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి సహకారంతో శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా తర్లుపాడు మండలంలో పలు గ్రామాలకు చెందిన ప్రజలు ఆర్.టి.సి బస్సుల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం కూటమి నేతల దృష్టికి వెళ్ళింది. ఈ సమస్యపై వెంటనే స్పందించిన కాపు-బలిజ సంక్షేమ సంఘ నాయకులు తర్లుపాడు మండల జనసేన నాయకులు వెలుగు కాశీరావు ఆధ్వర్యంలో తర్లుపాడు సొసైటీ చైర్మన్ వెలుగు క్రాంతి కుమార్, మార్కాపురం నియోజక వర్గం కాపునాడు అధ్యక్షురాలు సిద్ధం కృష్ణవేణి, తర్లుపాడు జనసేన నాయకులు సునీల్, బాలరాజు, కరిముల్లా, మహేష్, మోషే,వెంకటేష్, సురేష్, రఫీ తదితరులు మార్కాపురం ఆర్.టి.సి డిపో మేనేజర్ నరసింహులుకు ఇటీవల ఒక వినతి పత్రం అందజేసి సమస్యను ఆయనకు నేరుగా వివరించడం జరిగింది. ఈ విషయంపై విచారణ జరిపి వాస్తవ పరిస్థితిని ఆయన తెలుసుకున్నారు. ఇందులో భాగంగా తర్లుపాడు మండలంలో బస్సుల కోసం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న చెన్నారెడ్డిపల్లి గ్రామానికి అదనపు సర్వీసులు నడపాలని, కంభంకు కూడా బస్సు సర్వీస్ నడపాలని వినతిపత్రంలో జనసేన పార్టీ నాయకులు పేర్కొన్న



విధంగానే చెన్నారెడ్డిపల్లి మీదుగా తాడివారిపల్లి వరకు ఆధనంగా మూడు ట్రిప్పులు పెంచారు. అదే సమయంలో తర్లుపాడు నుంచి కంభంకు ఆరు ట్రిప్పులు నడిచే సర్వీస్ బస్సు ఏర్పాటు చేశారు, మొత్తం మీద ఎంతో కాలం నుంచి ఆయా గ్రామాలకు ఉన్న బస్సుల కొరతను తీర్చిన ఉమ్మడి కూటమి నాయకులకు ముఖ్యంగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి, మార్కాపురం నియోజక వర్గ కాపునాడు అధ్యక్షురాలు సిద్ధం. కృష్ణవేణి, తర్లుపాడు మండల జనసేన పార్టీ నాయకులు వెలుగు కాశీరావు, తర్లుపాడు సొసైటీ చైర్మన్ వెలుగు క్రాంతి కుమార్, మార్కాపురం ఆర్టీసీ డిపో మేనేజర్ నరసింహులు,ఇతర జనసేన పార్టీ నాయకులకు తర్లుపాడు పరిసర ప్రాంత ప్రజలు శుక్రవారం ఉదయం వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రైతులకు యలాంటి ఇబ్బంది లేకుండా చూడాలి: వైస్ చైర్మెన్ ఆధురి విజయ్ కృష్ణ





మనగళం, గత కొన్ని రోజులుగా వర్షం పడుతున్న కారణంగా ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డు లో ఏర్పడిన పరిస్థితులను పరిశీలించేందుకు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఆదూరి విజయ్ కృష్ణ ఈ నేడు వ్యవసాయ మార్కెట్ యార్డును సందర్శించారు. అనంతరం ఆయన రైతులతో మాట్లాడి, వర్షాల సమయంలో ఎదురయ్యే ఇబ్బందులను నేరుగా తెలుసుకున్నారు. త్రాగునీటి వసతి, ఉచిత మరుగుదొడ్లు, ఫైర్ స్టేషన్, ప్రాథమిక చికిత్సలయం, పదహైదు రూపాయల భోజన పథకం, రోడ్లు, డ్రైనేజీలు, దెబ్బతినిన షెడ్ ల పరిస్థితులు మొదలైన అంశాలను నేరుగా కలియ తిరిగి సమీక్షించారు. వర్షం వచ్చినపుడు రైతులు ఎదుర్కొనే ఇబ్బందులను నివారించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని మార్కెట్ యార్డ్ సిబ్బందికి ఆయన సూచించారు. రైతుల కోసం మెరుగైన వసతులు కల్పించడమే తన ప్రధాన ధ్యేయమని ఆయన తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్లు కేందోలె రత్నభాయి, రామకృష్ణ, నాయకులు రమాకాంత్, శ్రీనివాస ఆచారి, అంజయ్ కుమార్, శ్రీకాంత్, అనిల్, హబీబ్, కోటి, వినోద్, అలాగే మార్కెట్ యార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

# రూ. 50 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలి

మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు జిల్లా కేంద్రానికి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న పెద్దటేకూరు గ్రామం వద్ద జరిగిన ఘోర బస్సు ప్రమాదం దిగ్భ్రాంతిని కలగజేసిందని, సీపీఎం జిల్లా నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం ఘటన ప్రాంతాన్ని సీపీఎం జిల్లా కార్యదర్శి డి గౌస్ దేశాయి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పీఎస్ రాధాకృష్ణ, ఎండీ ఆనంద్ బాబు, టి రాముడు, ఎండీ అంజిబాబు, జిల్లా నాయకులు ఎం రాజశేఖర్ ఎం రంగప్ప ఘటన ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. ఈ సందర్భంగా గౌస్ దేశాయి, ఆనంద్ బాబు మాట్లాడుతూ ప్రైవేట్ బస్సుల పర్మిట్లు ముగుస్తున్న అధికారులకు పట్టడం లేదని, కాసులకు కక్కుర్తి పడి ఎలాంటి తనిఖీలు లేకుండానే అనుమతులు ఇస్తున్నారని ఆరోపించారు. చనిపోయిన తర్వాత ప్రజాప్రతినిధులు, అధికారులు హడావుడి చేసి కంటితుడుపు మాటలు మాట్లాడడం కాకుండా, ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ బస్సులను ఏర్పాటు చేయాలన్నారు. 2018లో డామన్ అండ్ డయ్యు లో రిజిస్ట్రేషన్ చేసుకున్న బస్సు తిరిగి 2025 లో ఒడిశాలో రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు, 16 చోట్ల ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించి 23 వేల పైన చలానా



ఉన్నట్లు చూపిస్తున్నా బస్సును అలానే తిప్పిస్తున్నారు అని అంటేనే ప్రభుత్వాల చేతగానితనానికి నిదర్శనం అన్నారు. చనిపోయిన ప్రతి బాధిత కుటుంబానికి కావేరి బస్సు యాజమాన్యం తరఫున రూ.50 లక్షలు, ప్రభుత్వం తరఫున రూ. 25 లక్షలు నష్టపరిహారం చెల్లించాలన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించి, రూ. 10 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# సంపాదకీయం

శాంతికి, పురోగతికి ప్రపంచ వేదిక

– ఐక్యరాజ్యసమితి దినోత్సవం

ప్రతి సంవత్సరం అక్టోబర్ 24వ తేదీని ప్రపంచం యావత్తూ ఐక్యరాజ్యసమితి దినోత్సవంగా జరుపుకుంటుంది. సరిగ్గా 1945లో ఇదే రోజున, 51 దేశాలు కలిసి ఒక ఒప్పందంపై సంతకం చేసి, ఐక్యరాజ్యసమితి చార్టర్‌ను అమలులోకి తెచ్చాయి. రెండవ ప్రపంచ యుద్ధం సృష్టించిన వినాశనం తర్వాత, భవిష్యత్తులో ప్రపంచ దేశాల మధ్య శాంతిని, సహకారాన్ని పెంపొందించేందుకు ఒక వేదిక అవసరం అనే బలమైన సంకల్పంతో ఈ సంస్థ స్థాపించబడింది. కేవలం ఒక రోజు వేడుకగా కాకుండా, ఇది ప్రపంచ మానవాళికి ఒక ఆశాదీపంగా, అంతర్జాతీయ సహకారానికి నిదర్శనంగా నిలిచిన సంస్థ యొక్క ఆదర్శాలను, విజయాలను గుర్తుచేసుకునే సందర్భం. ఐక్యరాజ్యసమితి యొక్క ప్రధాన లక్ష్యం ప్రపంచ శాంతి మరియు భద్రతను కాపాడటం. గత ఎనిమిది దశాబ్దాలుగా, ఈ సంస్థ అనేక ఘర్షణలను నివారించడంలో, మానవ హక్కులను ప్రోత్సహించడంలో, నిస్సహాయులకు సహాయం అందించడంలో క్రియాశీలక పాత్ర పోషించింది. శాంతి పరిరక్షక దళాల ద్వారా సంఘర్షణ ప్రాంతాలలో స్థిరత్వాన్ని తీసుకురావడం, దౌత్య చర్చల ద్వారా యుద్ధాలను ఆపడం, మరియు మానవతా సంక్షోభాలకు తక్షణమే స్పందించడం వంటి చర్యల ద్వారా ప్రపంచానికి ఒక భద్రతా వలయంగా ఇది పనిచేసింది. దీని ప్రయత్నాల వలనే అనేక దేశాలు ఘర్షణల నుండి బయటపడి ప్రజాస్వామ్య మార్గంలో పయనించగలిగాయి.

శాంతి భద్రతలతో పాటు, ఐక్యరాజ్యసమితి పేదరికం, ఆకలి, అనారోగ్యం వంటి ప్రపంచ సమస్యలను పరిష్కరించడానికి విస్తృతంగా కృషి చేసింది. మిలీనియం అభివృద్ధి లక్ష్యాలు, ఆ తర్వాత సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు వంటి వాటి ద్వారా ప్రపంచ దేశాలు ఒక ఉమ్మడి అజెండాపై పనిచేయడానికి ఐక్యరాజ్యసమితి నాయకత్వం వహించింది. ముఖ్యంగా విద్య, ఆరోగ్యం, లింగ సమానత్వం, వాతావరణ మార్పు వంటి కీలక రంగాలలో మార్పు తీసుకురావడానికి ఇది ఒక బలమైన ప్రేరణగా నిలిచింది. అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఆర్థిక, సాంకేతిక సహాయాన్ని అందించడంలో కూడా ఇది గణనీయమైన కృషి చేసింది. అయితే, ఐక్యరాజ్యసమితి తన ప్రయాణంలో సవాళ్లు లేని రోజులు చూడలేదు. భద్రతా మండలిలో వీటో అధికారం, సభ్య దేశాల మధ్య వైరుధ్యాలు, మరియు కొన్ని సంక్షోభాలను పరిష్కరించడంలో ఎదురైన జాప్యం వంటి అంశాలు ఈ సంస్థ యొక్క సామర్థ్యంపై విమర్శలకు దారి తీశాయి. ప్రపంచంలో అధికారం యొక్క సమతుల్యత మారుతున్న ఈ తరుణంలో, ఐక్యరాజ్యసమితి కూడా తన ప్రాథమిక నిర్మాణాన్ని, పనితీరును సమయానుగుణంగా మార్చుకోవాల్సిన అవసరం ఉంది. సంస్కరణల ద్వారా మరింత పారదర్శకంగా, జవాబుదారీగా మారితేనే భవిష్యత్ సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోగలదు.

నేటి ప్రపంచం ఎన్నో కొత్త సవాళ్లను ఎదుర్కొంటోంది: వాతావరణ అత్యవసర పరిస్థితి, పెరుగుతున్న అసమానతలు, అంటువ్యాధులు, సైబర్ భద్రత ముప్పు. ఈ సంక్లిష్ట సమస్యలను ఏ ఒక్క దేశం ఒంటరిగా పరిష్కరించలేదు. అందుకే, ఐక్యరాజ్యసమితి యొక్క అంతర్జాతీయ సహకార స్ఫూర్తి ఇప్పుడు మరింత అవసరం. సభ్య దేశాలన్నీ తమ జాతీయ ప్రయోజనాలను పక్కన పెట్టి, ప్రపంచ పౌరులుగా ఉమ్మడి సమస్యలపై కలిసి పనిచేయాల్సిన బాధ్యతను ఈ దినోత్సవం మనకు గుర్తు చేస్తుంది.

ఐక్యరాజ్యసమితి దినోత్సవాన్ని జరుపుకునే ఈ తరుణంలో, ఆ సంస్థ యొక్క ఆదర్శాలైన మానవ హక్కులు, గౌరవం, సమానత్వం, మరియు శాంతి పట్ల మన నిబద్ధతను పునరుద్ఘాటించాలి. భవిష్యత్తు తరాలకు సురక్షితమైన, స్థిరమైన, మరియు సంపన్నమైన ప్రపంచాన్ని అందించాలంటే, ఐక్యరాజ్యసమితిని బలోపేతం చేయాలి. ప్రపంచం మొత్తం ఒకే కుటుంబంగా ముందుకు సాగడానికి, ఈ సంస్థ అందించిన గొప్ప వేదికను మరింత సమర్థవంతంగా వినియోగించుకోవడమే దానికి మనం ఇచ్చే నిజమైన గౌరవం.

నేటి ప్రపంచం వాతావరణ అత్యవసర పరిస్థితి, తీవ్రవాదం, అంతర్జాతీయ అంటువ్యాధులు, డిజిటల్ అసమానతలు వంటి సంక్లిష్టమైన, సరిహద్దులు లేని సవాళ్లను ఎదుర్కొంటోంది. ఈ ప్రపంచ సమస్యలను ఏ ఒక్క దేశం ఒంటరిగా పరిష్కరించలేదు. అందువల్ల, ఐక్యరాజ్యసమితి యొక్క బహుపాక్షిక సహకార స్ఫూర్తి, అంతర్జాతీయ చట్టబద్ధత నేడు అత్యంత అవసరం. ఈ సంస్థ ప్రపంచ దేశాలకు చర్చలకు, సమాలోచనలకు, మరియు ఉమ్మడి కార్యాచరణకు ఒకే ఒక వేదికగా నిలుస్తుంది. సభ్య దేశాలన్నీ తమ స్వార్థ జాతీయ ప్రయోజనాలను పక్కన పెట్టి, మానవాళి యొక్క ఉమ్మడి భవిష్యత్తు కోసం ఐక్యంగా పనిచేయాల్సిన ఆవశ్యకతను ఈ దినోత్సవం ప్రతి ఒక్కరికీ నొక్కి చెబుతోంది. ఐక్యరాజ్యసమితి దినోత్సవాన్ని జరుపుకునే ఈ శుభ తరుణంలో, ఆ సంస్థ యొక్క వ్యవస్థాపక ఆదర్శాలైన మానవ హక్కులు, గౌరవం, సమానత్వం, న్యాయం మరియు శాంతి పట్ల మన నిబద్ధతను పునరుద్ఘాటించాలి. మరింత సమర్థవంతమైన, సమ్మిళితమైన ఐక్యరాజ్యసమితి కోసం పాటుపడటం ప్రతి దేశ పౌరుడి బాధ్యత. సంస్థ ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించి, దానిని బలోపేతం చేయడం ద్వారానే, భవిష్యత్తు తరాలకు సురక్షితమైన, స్థిరమైన మరియు సుసంపన్నమైన ప్రపంచాన్ని అందించగలుగుతాం. ప్రపంచం మొత్తం ఒకే కుటుంబంగా, ఉమ్మడి లక్ష్యాల కోసం ముందుకు సాగడానికి, ఐక్యరాజ్యసమితి అందించిన ఈ గొప్ప వేదికను మరింత గట్టిగా పట్టుకోవడమే దానికి మనం ఇచ్చే నిజమైన గౌరవం.

**– విశ్లేషణ : మునిగాల రాజు పాత్రికేయులు, డిజైనర్ టెక్ గురు. 8897975262**

## లిక్కర్ అమ్మకాలపై అపోహాలకు చెక్ - పత్తికొండ ఎమ్మెల్యే శ్యామ్‌కుమార్





పత్తికొండ : మద్యం అమ్మకాల్లో అవకతవకలు, అపోహాలను అరికట్టే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నదని పత్తికొండ శాసనసభ్యులు కే.ఈ. శ్యామ్‌కుమార్ గారు తెలిపారు. ఈ క్రమంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన "ఏపి ఎక్సైజ్ సురక్ష" యాప్‌ను ఎమ్మెల్యే శ్యామ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ు "మద్యం విక్రయాల్లో పారదర్శకత కోసం ప్రభుత్వం ఈ యాప్‌ను రూపొందించింది. ప్రజలు గూగుల్ ప్లే స్టోర్ నుండి '%ూూ జుఇఎఅంవ ూబతీఖఎంష్ఞ%' యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని, మద్యం బాటిల్‌పై ఉన్న %ు=% కోడ్‌ను స్కాన్ చేస్తే, ఆ బాటిల్ ఎక్కడి నుంచి సరఫరా అయ్యిందో, దాని ధర, ఉత్పత్తి మరియు గడువు తేదీలు వంటి వివరాలు తెలుస్తాయి" అని వివరించారు. వైసీపీ నాయకులు ఎటువంటి ఆధారాలు లేకుండా ప్రభుత్వంపై తప్పుదోవ పట్టించే ప్రచారం చేస్తున్నారని ఆయన విమర్శించారు. "ఎవరికైనా మద్యం విక్రయాలపై అనుమానాలు ఉంటే, నేరుగా తమ దృష్టికి తీసుకురావొచ్చు" అని ఎమ్మెల్యే శ్యామ్‌కుమార్ చెప్పార

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సీపీ ప్రజా ఉద్యమం



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సీపీ చేపట్టిన ప్రజా ఉద్యమం ఉధృతంగా కొనసాగుతోంది. ప్రజల ఆరోగ్య హక్కులను కాపాడడమే లక్ష్యంగా ఈ పోరాటం కొనసాగుతోందని పార్టీ నేతలు తెలిపారు. ఈ క్రమంలో పత్తికొండ పట్టణంలో అక్టోబర్ 28న జరగబోయే ప్రజా ర్యాలీకి సంబంధించిన పోస్టర్‌ను పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ గారు, వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్ రెడ్డి గారితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ – "వైఎస్ఆర్ ప్రభుత్వం ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఆరోగ్యశ్రీ, ఉచిత వైద్యం వంటి పథకాలను అందుబాటులోకి తెచ్చింది. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రజల వైద్య హక్కులను దెబ్బతీయాలనే ప్రయత్నం చేస్తోంది. ప్రభుత్వ వైద్య సేవలను బలహీనపరచి ప్రైవేట్ దళాలకు అప్పగించాలనే యత్నం ప్రజల పట్ల అన్యాయం. ఆమె మరోసారి స్పష్టం చేస్తూ %– "వైద్య విద్యను ధనికుల హక్కుగా మార్చాలనే ఈ యత్నాన్ని వైఎస్ఆర్సీపీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదు. వైద్య విద్య, వైద్య సేవలు ప్రజా హక్కులుగానే ఉండాలి ు అదే వైఎస్ఆర్ గారి స్ఫూర్తి," అని అన్నారు. ఈ ప్రజా ఉద్యమ ర్యాలీలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు, మేధావులు భారీగా పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ నియోజకవర్గానికి చెందిన జడ్పీటీసీలు, రాష్ట్ర, జిల్లా, మండల కమిటీ నాయకులు, ఎంపీపీలు, అనుబంధ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## మోక్ష ప్రాప్తికి అవతరించిన గ్రంథం భాగవతం





మనగళం, జూపాడుబంగ్లా : మోక్షప్రాప్తికై అవతరించిన గ్రంథమే భాగవతం అని, భాగవతాన్ని స్మరించడం, పటించడం, శ్రవణం చేయడం మోక్ష ప్రాప్తికి హేతువులని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో జూపాడుబంగ్లా మండలం, తూడిచెర్ల గ్రామంలోని శ్రీ రామాలయం నందు నాలుగు రోజులుగా ధార్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధల మధ్య సాగాయి. ముగింపురోజు శుక్రవారం గోపూజ, కుంకుమార్చన కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. మూడు రోజులు శ్రీమద్రామాయణం మహాభారతం, భగవద్గీతలపై జయదేవానంద స్వామి చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను అలవించాయి. వేదపండితులు వడ్డమాని వేంకట నాగశర్మ, వేంకట శ్రీనివాస కుమార శర్మ ఆధ్వర్యంలో భక్తులతో సామూహిక కుంకుమార్చన, గోపూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు పారిశ్రామికవేత్త బి. పద్మనాభయ్య ఆధ్వర్యంలో మహా ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గండు బాల మద్దిలేటి, ఎంపిటిసి సభ్యులు దొడ్డా నాగమణి సుధాకర్, ఆలయ కమిటీ అధ్యక్షులు బి. పద్మనాభయ్య, శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం ధర్మకర్త ఎ. రమణయ్య శెట్టి, ఎన్ రాముడు, ఎ.సత్యనారాయణ శ్రేష్టి,తి.తి.దే. ధర్మ ప్రచారం మండలి సభ్యులు పి. రామచంద్రుడు, ఎ. శివశంకర రెడ్డి, కుమ్మరి మధు, గండు బాలకృష్ణ, ఎ.నాగేంద్ర గౌడ్, డి.చిన్న నరసింహులు, శ్రీ సీతారామాంజనేయ స్వామి భజన బృందం, శ్రీ వేణుగోపాల స్వామి భజన బృందం, శ్రీ వేణుగోపాల స్వామి సేవా బృందం, శ్రీ రామాలయం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపొందించేందుకు సహకరించండి

**– జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్**



మనగళం, నంద్యాల: స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని తన ఛాంబర్ నందు ఓటర్ల జాబితా రూపకల్పనపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో డీఆర్ఓ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్ మాట్లాడుతూ.... తప్పులు లేని ఓటర్ల జాబితాను రూపొందించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహాయ సహకారాలు అందజేయాలన్నారు. ఓటర్ల జాబితాలో చనిపోయిన ఓటర్లు, మార్పులు, చేర్పులు, బూతు స్థాయి ఏజెంట్లతో పరిశీలించుకుని అభ్యంతరాలు ఉంటే ఈఆర్ఓ, ఏఆర్ఓలకు తెలియజేయాలని డీఆర్ఓ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఒక పోలింగ్ స్టేషన్లో 12 వందల ఓటర్లు కంటే ఎక్కువ ఓటర్లు ఉన్న పోలింగ్ బూతు నందు మరొక పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజల నుంచి అందిన 6, 7, 8 ఫామ్స్ పెండింగ్ లేకుండా క్లియర్ చేయాలని ఎన్నికల విభాగం అధికారులకు తెలిపారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు సూచించిన అంశాలను ఎన్నికల సంఘానికి నివేదిస్తామని డీఆర్ఓ రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలియజేశారు.

# అంకాళమ్మ వారికి విశేష పూజలు



మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం శ్రీశైలక్షేత్ర గ్రామదేవత అయిన శ్రీ అంకాళమ్మవారికి ఈ రోజు (24.10.2025) ఉదయం అభిషేకం, విశేష పూజలను నిర్వహించడం జరిగింది.ప్రతీ శు క్రవారం రోజున శ్రీఅంకాళమ్మవారికి దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) ఈ విశేషపూజ జరిపించబడుతోంది. ఇందులో భాగంగా శ్రీఅంకాళమ్మవారికి అభిషేకం, విశేషఅర్చనలు, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడ్డాయి. కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రధాన ఆలయానికి ఎదురుగాగల రహదారికి చివరలో కుడివైపున ఉత్తరముఖంగా ఉంది. ప్రకృతి శక్తుల యొక్క కళలే గ్రామ దేవతలని దేవీభాగవతంలో చెప్పబడింది. కాగా ఈ ప్రకృతి అంతా ఆదిపరాశక్తి స్వరూపమేనని మన ఆర్షవాఙ్మయం చెబుతోంది. చతుర్భుజాలను కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి, సర్పంలో చుట్టబడిన దమరుకం ఉండగా, ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట మకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది. కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజ జరిపించబడింది. ఆ తరువాత లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, పుష్పోదకం, జలముతో విశేషఅభిషేకం అర్చనలు నిర్వహించబడ్డాయి.

# బస్సు ప్రమాదం విచారకరం





మనగళం, కర్నూలు క్రైం : కల్లూరు మండలం చిన్నటేకూరు వద్ద ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదానికి గురికావడం విచారమని కర్నూలు జిల్లా వైసీపీ అధ్యక్షులు, కర్నూల్ మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. బస్సు ప్రమాద ఘటనా స్థలాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం కర్నూల్ ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరమర్శించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరసింహులు యాదవ్, శీను, అంజి, బాషా తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్ శ్రీనివాసులు కుటుంబానికి ఆర్థిక సాయం





మనగళం, జిల్లా పరిషత్ లో డ్రైవర్గా పనిచేస్తున్న శ్రీనివాసులు అనారోగ్యంతో మృతి చెందడంతో శు క్రవారం నాడు కుటుంబ సభ్యులకు ఏపీ ప్రభుత్వ వాహన డ్రైవర్ల సంఘం ఆధ్వర్యంలో రూ 10వేలు ఆర్థిక సాయం చేశారు. జిల్లా అధ్యక్షుడు వై నాగేశ్వరరావు మాట్లాడుతూ శ్రీనివాసులు కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని పేర్కొన్నారు. ఆయన మృతికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు.గౌస్ బాషా అలీ భాష . అంజద్ భాష తదితరులు పాల్గొన్నారు.

# ధర్మకర్తల మండలి సమావేశం





మనగళం శ్రీశైలం : ఈ రోజు ( 24.10.2025) ధర్మకర్తల మండలి సమావేశం నిర్వహించబడింది. ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీపోతుగుంట రమేష్నాయుడుగారి అధ్యక్షన జరిగిన ఈ సమావేశంలో కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, శ్రీ ఎ.వి.రమణ, శ్రీమతి బి. రవణమ్మ, శ్రీమతి జి. లక్ష్మీశ్వరి, శ్రీమతి కె.కాంతి వర్ధిని, శ్రీశంకర శెట్టి పిచ్చయ్య, శ్రీజె. రేఖాగౌడ్, శ్రీ ఎ.అనిల్కుమార్, శ్రీ డి. వెంకటేశ్వర్లు, శ్రీ బి. వెంకట సుబ్బా రావు, శ్రీ సిహెచ్ కాశీనాథ్, శ్రీ యం. మురళీధర్, శ్రీమతి సుబ్బలక్ష్మి, శ్రీ పి.యు. శివమ్మ, శ్రీమతి జి. శ్రీదేవి మరియు ప్రత్యేక ఆహ్వానితులు శ్రీ కె.నాగ మల్లేశ్వర రావు, శ్రీ వి. కోటారెడ్డి, శ్రీ బి.చంద్రమౌళీశ్వర రెడ్డి, శ్రీ కె. సుధాకరరెడ్డి, శ్రీ వి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు మాట్లాడుతూ గౌరవ భారత ప్రధాన మంత్రివర్యుల క్షేత్ర పర్యటన, అన్నప్రసాదవితరణ, ఆలయ ఆదాయ వ్యయాలను వివరించారు. అలాగే దేవస్థానం భక్తులకు ఏర్పాటు చేస్తున్న దర్శన, వసతి సదుపాయాలు, మాస్టర్ ప్లాన్ అభివృద్ధి పనులు తదితర అంశాలను వివరించారు. అనంతరం ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీపోతుగుంట రమేష్ నాయుడుగారు మాట్లాడుతూ కార్తికమాసంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లను చేయాలన్నారు. అలాగే భక్తులు పాతాళగంగలో పుణ్యస్నానాలు, పార్కింగ్ ప్రదేశాలు తదితర అంశాలపై చర్చించారు. సామాన్య భక్తులకు మెరుగైన దర్శన వసతి సదుపాయాలను అందించడంలో సహాయ సహకారాలను అందించాలన్నారు. నూతనంగా ప్రవేశపెట్టబడిన , అక్టోబరు 31వ తేదీన జరిగే కృష్ణమ్మహారతి, నవంబరు 14న జరిగే కోటి దీపోత్సవం, నవంబరు 18వ తేదీన జరిగే తెప్పోత్సవం ఏర్పాట్లను కూడా పకడ్బందీగా చేయాలన్నారు. ఈ కార్యక్రమములో పలు విభాగాధిపతులు, పర్యవేక్షకులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# బెంగళూరు వారి చే సాంస్కృతిక కార్యక్రమాలులి



మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (24.10.2025) శ్రీ నృత్యాలయ, బెంగుళూరు, కర్ణాటక వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్యకార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో వినాయకకౌత్వం, అర్ధనారీశ్వరస్తోత్రం, భో....శంభో, శంకరా శ్రీగిరిజ, కాళభైరవాష్టకం తదితర గీతాలకు ప్రీతిఆనంద్, హరిణి, నాగమహతి,జ్యోతి, బృంద, శ్రీవిద్యఆనంద్, తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# శ్రీ శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారికి ఊయలసేవ



మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (24.10.2025) సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవను నిర్వహించనున్నది.ప్రతి శు క్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలా నక్షత్రం రోజులలో ఈ ఊయల సేవ జరిపించబ డుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామి అమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించ బడుతుంది. తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడుతుంది.ఊయలసేవను పురస్కరించుకుని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ, పుష్పార్చనలు జరిపించబడుతాయి.. పుష్పాలంకరణకు గాను పలుపుష్పాలు వినియోగించడం జరుగుతుంది.

## కల్లపరి గ్రామంలో కంది పంటపై రైతులకు అవగాహన కల్పించిన మండల వ్యవసాయ అధికారి





మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు మండలంలోని కల్లపరి గ్రామంలో కంది పంటపై కోడుమూరు మండల వ్యవసాయ అధికారి రవి ప్రకాష్ రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు గ్రామ రైతులతో కలిసి పరిశీలించడం జరిగినది. కంది పంటలో గూడపచ్చ పురుగును మరియు పచ్చ పురుగును నివారించుటకు రైతులకు పలు సూచనలు అందించారు కందిలో ఎటువంటి పూత మందులు స్ప్రే చేయాల్సిన అవసరము లేదు కందిలో సహజ సిద్ధంగా పూత అధికంగా వచ్చును, పూత మందు స్ప్రే చేయడం వల్ల రైతుకు అధికంగా పెట్టుబడి పెరుగును. అలాగే డెల్టా మెథరిన్ 100 %ఎశ్రీ% నువ్వెళ్ళు రాన్ లేదా %శ్రీఖఎఎస్ఖఎష్ట్రఎశ్రీశేష్ట్రతీఱఅ% మందులను పిచికారి చేసుకున్న ఎడల కందిలో గూడు పురుగును నివారించవచ్చని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఇప్పుడు పడినటువంటి వర్షాలకు కంది పంటలో 13- 0-45 మైక్రో న్యూట్రియెంట్ ను ఎకరాకి కేజీ చొప్పున స్ప్రే చేసుకున్న ఎడల భూమిలో తేమ ఎక్కువ ఉన్నా కూడా ఎటువంటి ఇబ్బంది ఉండదు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తో పాటు రైతు సేవా కేంద్రం సిబ్బంది వెంకటేశ్వర్లు గౌడ్,విజయ్ మరియు రైతులు కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి,మధు, శ్రీరాములు మొదలగున్నవారు పాల్గొనడం జరిగినది

# వైసీపీ ప్రజా ఉద్యమం పోస్టర్ ను ఆవిష్కరించిన కాటసాని



మనగళం, కల్లూరు : మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైసీపీ ప్రజా ఉద్యమం కార్యక్రమానికి సంబంధించి పోస్టర్లను వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆవిష్కరించారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 28వ తేదీ మంగళవారం నిరసన ర్యాలీ చేపడుతున్నట్లు ఈ సందర్భంగా కాటసాని తెలిపారు. తమ ఇంటి దగ్గర నుంచి కల్లూరు తహసీల్దార్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కు వినతి పత్రం అందజేస్తామన్నారు. పాణ్యం నియోజకవర్గం పరిధిలోని నాయకులు, కార్పొరేటర్లు ,కార్యకర్తలు, ప్రజలు,విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# కోడుమూరు జివిఆర్ హైస్కూల్ విద్యార్థుల ఇండస్ట్రియల్ విజిట్

మన గళం కోడుమూరు: కోడుమూరు జివిఆర్ హైస్కూల్ విద్యార్థుల ఇండస్ట్రియల్ విజిట్ కోడుమూరు పట్టణంలో జివిఆర్ హైస్కూల్ విద్యార్థులు వృత్తి విద్యా నైపుణ్య శిక్షణలో భాగంగా పట్టణంలోని 33 కెవి 11 కెవి సబ్ స్టేషన్ సందర్శనకు ఎలక్ట్రానిక్స్ మరియు హార్డ్ వేర్ ఉపాధ్యాయుడు ఎం ఆంజనేయులు తీసుకెళ్లారు ఈ సందర్భంగా కోడుమూరు ఎంఈఓ 1 శ్రీమతి కే వసంత లక్ష్మి భాయి మరియు జివిఆర్ హై స్కూల్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జే రామచంద్రుడు మాట్లాడుతూ విద్యార్థులు హై స్కూల్ దశ నుండే ఎలక్ట్రానిక్స్ మరియు హార్డ్ వేర్ సంబంధిత నైపుణ్యాలను నేర్చుకుంటే భవిష్యత్తులో అపారమైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఇందులో భాగంగా వృత్తి విద్యా నైపుణ్య శిక్షకుడు ఎం ఆంజనేయుని ప్రత్యేకంగా అభినందించారు విద్యార్థులు ప్రాక్టికల్ విజిట్ కు సహకరించిన కోడుమూరు సబ్ స్టేషన్ ఏఈ మధుసూదన్ కు మరియు జేఎల్ఎం ఎల్లయ్య మరియు ఆపరేటర్ దాముకి ప్రత్యేక ధన్యవాదాలు ఈ సందర్భంగా




తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు నవీన్ పార్టీ మరియు భాస్కర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు బస్సు ప్రమాదం చాలా బాధాకరం...

మన గళం : కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు దగ్ధమైన ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఏ సూర్య ప్రకాశ్ రెడ్డి కావేరి ట్రావెల్స్ బస్సు దుర్ఘటన లో ప్రయాణికుల సజీవ దహనం చోటు చేసుకోవడం అత్యంత దురదృష్టకరం కర్నూల్ చిన్నటేకూరు దగ్గర శుక్రవారం జరిగిన సంఘటన చాలా బాధాకర విషయం కిసాన్ కాంగ్రెస్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఏ సూర్య ప్రకాశ్ రెడ్డి అన్నారు. ప్రమాదఘటన తెలిసి తీవ్ర దిగ్భ్రాంతి గురయ్యారు. ప్రమాదం లో గాయపడిన వారిని త్వరగా కోలుకోవాలని భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు.ప్రమాదంలో మరణించిన వారి పట్ల సానుభూతి తెలిపారు. ప్రమాదాలు జరిగినప్పుడు ప్రత్యేక విచారణ కమిషన్ ఏర్పాటు చేయాలని కిసాన్ కాంగ్రెస్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఏ సూర్య ప్రకాశ్ రెడ్డి డిమాండ్ చేశారు. ఏదైనా ప్రమాదాలు జరిగిన తర్వాత తీసుకునే చర్యలు కంటే ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు తీసుకోవలసిన చర్యలు ఎంతో అవసరమన్నారు. ప్రైవేట్ బస్సుల్లో ముఖ్యంగా ఇంధన ట్యాంకు రక్షణ లేకపోవడం ఫైర్ ఆర్పే పరికరం, ఎమర్జెన్సీ ఎగ్జిట్ సూచనలు ప్రయాణికులకు చెప్పకపోవడం, ప్రైవేట్ బస్సు ఆపరేటర్ల నియంత్రణ లేకపోవడం, డ్రైవర్ల శిక్షణ ట్రాకింగ్ వ్యవస్థల లోపం భద్రత నిబంధనలు అమలు చేసే సిబ్బంది కొరత, డిజిటల్ ఫిట్నెస్ రికార్డులు పబ్లిక్ గా అందుబాటులో లేకపోవడం పలు కారణాలతో ఈ సంఘటన చోటు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ప్రయాణికులు కూడా అత్యవసర పరిస్థితుల్లో ఎగ్జిట్ దారులు ఎక్కడున్నాయో తెలుసుకునే అవగాహన ఎంతో అవసరం అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ప్రమాదం నుండి బయటపడిన ప్రయాణికులకు అవసరమైన వైద్య చికిత్సలు అందించాలని కర్నూలు జిల్లా కలెక్టర్ ను, మరియు అధికార యంత్రం గాని సూర్య ప్రకాశ్ రెడ్డి కోరారు. మృతుల కుటుంబాలకి ఒక్కొక్కరికి కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, అలాగే చికిత్స పొందుతున్న వారికి 10 లక్షల



రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఐదు లక్షలు ఎగిరేసియా ప్రకటించడం సిగ్గుచేటు అని మొండిపడ్డారు. ఈ విషయాన్ని కూటమి ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆలోచించి ఎగిరేసియా పెంచాలి అని కిసాన్ కాంగ్రెస్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఏ సూర్య ప్రకాశ్ రెడ్డి కోరారు.

## కొడుమూరు టౌన్ కి చెందిన పూడూరు లక్ష్మీదేవికి 162000/- రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్

మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గం కొడుమూరు టౌన్ కి చెందిన పూడూరు లక్ష్మీదేవికి రూ.162000/ రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద కోడుమూరు ఎమ్మెల్యే శ్రీ బొగ్గుల దస్తగిరి చెక్కును అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని విధాల కూటమి ప్రభుత్వము ప్రజలను ఆదుకుంటుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు స్థానికంగా చెక్కును అందుకున్న బాధితులు సిఎం నారా చంద్రబాబు నాయుడుకు డి.విష్ణువర్ధన్ రెడ్డికి మరియు ఎమ్మెల్యే దస్తగిరికి ధన్యవాదాలు తెలియజేశారు



# భారత స్టాక్ మార్కెట్



మన గళం ,హైదరాబాద్/ముంబై, అక్టోబర్ 24, 2025 : భారత స్టాక్ మార్కెట్‌లు వరుసగా ఆరు రోజుల పాటు లాభాల పరంపరను కొనసాగించిన తరువాత, శుక్రవారం (అక్టోబర్ 24) నాడు ట్రేడింగ్‌లో లాభాల స్వీకరణ కారణంగా తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. నిన్నటి ట్రేడింగ్‌లో నిఫ్టీ 50 కీలకమైన 26,000 పాయింట్ల స్థాయిని తాకి, కొత్త 52 వారాల గరిష్టాన్ని నమోదు చేసినప్పటికీ, నేడు ఈ జోరు కొంత తగ్గింది. ప్రధాన సూచీలు సెన్సెక్స్, నిఫ్టీలు స్వల్ప నష్టాలతో ట్రేడింగ్‌ను ముగించాయి. సెన్సెక్స్ సుమారు 250 పాయింట్లకు పైగా నష్టపోయి, 84,300 స్థాయి చుట్టూ ట్రేడ్ అవ్వగా, నిఫ్టీ 50 దాదాపు 50 పాయింట్లకు పైగా తగ్గి, 25,850 మార్క్ దిగువన కదలికలు చూపింది. మార్కెట్ ఇటీవలి కాలంలో భారీగా పెరిగిన కారణంగా, గ్లోబల్ మార్కెట్ల నుంచి స్పష్టమైన సానుకూల సంకేతాలు లేకపోవడంతో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు మరియు నిన్నటి గరిష్టాల వద్ద లాభాలను స్వీకరించడానికి మొగ్గు చూపారు.

?నేటి ట్రేడింగ్‌లో కొన్ని ప్రధాన రంగాలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ముఖ్యంగా రంగంపై ఒత్తిడి ఎక్కువగా కనిపించింది. హిందుస్థాన్ యూనిలివర్ తమ రెండవ త్రైమాసిక ఫలితాలను ప్రకటించిన తరువాత, వాల్యూమ్‌ల పెరుగుదల మందగించవచ్చనే భయాలతో స్టాక్ దాదాపు 3.5% నష్టపోయింది. కోల్‌గేట్ వంటి ఇతర ఎఫ్‌ఎంసిజి స్టాక్స్‌లో కూడా అమ్మకాలు కనిపించాయి. మరోవైపు, అమెరికా–భారత్ వాణిజ్య ఒప్పందంపై సానుకూల అంచనాలు, అలాగే యుఎస్ హెచ్1బీ వీసా నిబంధనలపై సానుకూల సంకేతాల కారణంగా ఐటీ స్టాక్స్‌లో కొంత కొనుగోలు ఆసక్తి కనిపించింది. ఇన్ఫోసిస్, టీసీఎస్ వంటి స్టాక్స్ స్వల్ప లాభాలతో ట్రేడ్ అయ్యాయి. బ్యాంక్ నిఫ్టీ కూడా కీలక స్థాయిల నుంచి వెనక్కి తగ్గింది, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ మరియు కోటక్ మహీంద్రా బ్యాంక్ వంటి హెవీవెయిట్ స్టాక్స్ నష్టాలను చవిచూశాయి.

విదేశీ పెట్టుబడుల విషయానికి వస్తే, నిన్నటి ట్రేడింగ్‌లో విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు ?%1,165 కోట్ల నికర అమ్మకాలు చేశారు. అయితే, దేశీయ సంస్థాగత పెట్టుబడిదారులు మాత్రం ?3,894 కోట్ల విలువైన కొనుగోళ్లు చేసి, మార్కెట్‌కు మద్దతు ఇచ్చారు. వచ్చే వారం మరిన్ని కీలకమైన త్రైమాసిక ఫలితాలు మరియు అంతర్జాతీయ పరిణామాలు మార్కెట్ దిశను నిర్దేశిస్తాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ కారణంగా, పెట్టుబడిదారులు ప్రస్తుతానికి లాభాలను తీసుకోవడంపై దృష్టి సారించినట్టు తెలుస్తోంది. మొత్తంగా, భారత స్టాక్ మార్కెట్ కొత్త గరిష్టాల వద్ద లాభాల స్వీకరణ దశలో ఉందని, అయితే బలమైన దేశీయ సంస్థాగత మద్దతు కారణంగా నష్టాలు పరిమితంగా ఉన్నాయని మార్కెట్ నిపుణులు అభిప్రాయపడ్డారు.

# వోడాఫోన్ ఐడియా పత్రాలకు మూడో రోజూ లాభాల జోష్:




మన గళం : హైదరాబాద్ ,అక్టోబర్ 24, 2025 : దేశీయ స్టాక్ మార్కెట్‌లో టెలికాం రంగ సంస్థ వోడాఫోన్ ఐడియా షేర్లు లాభాల పరంపరను కొనసాగిస్తున్నాయి. ఈ సంస్థ పత్రాల విలువ వరుసగా నేటితో మూడవ రోజు కూడా పెరిగి మదుపరులకు (పెట్టుబడిదారులకు) ఉత్సాహాన్నిచ్చింది. నేటి ఉదయపు వాణిజ్యంలో, కంపెనీ పత్రాల ధర సుమారు 5.78 శాతం వరకు ఎగబాకింది. ఆ తర్వాత కొంత తగ్గుముఖం పట్టినా, మునుపటి రోజు ముగింపు విలువ కంటే లాభాల్లోనే కొనసాగుతోంది.

లాభాలకు ప్రధాన కారణం:

నెట్వర్క్ విస్తరణ మరియు ఖర్చుల తగ్గింపుపై వోడాఫోన్ ఐడియా సంస్థ దృష్టి సారించడమే ఈ పెరుగుదలకు ప్రధాన కారణంగా విశ్లేషకులు చెబుతున్నారు. ముఖ్యంగా, 4జీ (4%+%) మరియు 5జీ (5%+%) నెట్వర్క్ పరికరాల కోసం తేజస్ నెట్వర్క్స్ వంటి భారతీయ సాంకేతిక సంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకోవాలని ప్రయత్నిస్తున్నట్లు వచ్చిన వార్తలే తాజా పెరుగుదలకు ఊతం ఇచ్చాయి.

?విదేశీ విక్రేతలపై ఆధారపడటాన్ని తగ్గించుకొని, దేశీయ సంస్థల నుంచి పరికరాలను వినియోగించడం ద్వారా నెట్వర్క్ విస్తరణ వేగవంతం అవుతుందని, నిర్వహణ ఖర్చులు తగ్గుతాయని మదుపరులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ పెరుగుదల కారణంగా, గత నెలలో ఈ పత్రాలు 11 శాతం కంటే ఎక్కువ, గత మూడు నెలల్లో 30 శాతంకు పైగా ప్రతిఫలాన్ని (రిటర్న్) నమోదు చేశాయి.

## టాటా వాహన సంస్థలో ప్రధాన మార్పులు:



మన గళం : ముంబై ,అక్టోబర్ 24, 2025 : దేశీయ వాహన తయారీ సంస్థలలో అగ్రస్థానంలో ఉన్న టాటా మోటార్స్ ను రెండు స్వతంత్ర సంస్థలుగా విభజించే ప్రతిపాదనలు ప్రస్తుతం యాజమాన్యం పరిశీలనలో ఉన్నాయి. కంపెనీ తన వ్యాపార సామర్థ్యాన్ని మెరుగుపరచుకోవడానికి, మరియు పెట్టుబడిదారులకు తమ పెట్టుబడిపై మరింత స్పష్టమైన విలువను అందించడానికి ఈ ముఖ్యమైన నిర్ణయాన్ని పరిగణలోకి తీసుకుంటోంది. ఈ ప్రణాళిక ప్రకారం, సంస్థ ప్రధానంగా బస్సుల వంటి రవాణా వాహనాల వ్యాపారం మరియు కార్ల వంటి ప్రయాణాల వాహనాల వ్యాపారం అనే రెండు వేర్వేరు విభాగాలుగా విడిపోయే అవకాశం ఉంది. ఈ విభజన జరిగినట్లయితే, ప్రతి విభాగం తమ ప్రత్యేక మార్కెట్ అవసరాలకు, అంటే విద్యుత్ ఆధారిత వాహనాల వంటి కొత్త విభాగాలకు, అనుగుణంగా వేగవంతమైన నిర్ణయాలు తీసుకోవడానికి మరియు అభివృద్ధి చెందడానికి అవకాశం లభిస్తుందని కంపెనీ అంచనా వేస్తోంది. ఈ వ్యూహాత్మక మార్పు తుది ఆమోదం కోసం వేచి చూస్తోంది.



# పసిడి బాండ్లపై 325% లాభం: ఎనిమిదేళ్లలో పెట్టుబడికి అద్భుత ప్రతిఫలం

మన గళం : హైదరాబాద్,అక్టోబర్ 23, 2025 : ప్రభుత్వం తరపున రిజర్వు బ్యాంకు జారీ చేసిన సార్వభౌమ పసిడి పత్రాలలో (సావరిన్ గోల్డ్ బాండ్స్) పెట్టుబడి పెట్టిన వారికి ఈ పండుగ వేళ కళ్లు చెదిరేంత లాభం వచ్చింది. 2017-18 సిరీస్ పత్రాలపై మదుపరులు తమ పెట్టుబడికి ఏకంగా 325 శాతం భారీ రాబడిని అందుకున్నారు.

ఈ పత్రాల కాలపరిమితి ముగింపు (ఫైనల్ రిడెంప్షన్) తేదీని అక్టోబర్ 23, 2025 గా రిజర్వు బ్యాంకు ప్రకటించింది. ఈ సిరీస్‌ను 2017 అక్టోబర్ నెలలో ఒక గ్రాముకు కేవలం రూ. 2,987 చొప్పున జారీ చేశారు. సరిగ్గా ఎనిమిది సంవత్సరాలు పూర్తైన తర్వాత, రిజర్వు బ్యాంకు గ్రాముకు రూ. 12,704 తుది విమోచన విలువను నిర్ణయించింది. దీనిని లెక్కించినట్లయితే, కొనుగోలు విలువ (రూ. 2,987) ను తీసివేస్తే, ఒక్కో గ్రాముపై నికరంగా రూ. 9,717 లాభం వచ్చింది. ఇది 325 శాతం నికర ప్రతిఫలంతో సమానం. పసిడి విలువలో వచ్చిన పెరుగుదలతో పాటు, ఈ పత్రాలపై ఏటా 2.5 శాతం చొప్పున స్థిర వడ్డీ కూడా మదుపరులకు అదనంగా లభించింది.



## భారీ విజయం సాధించిన భారత మహిళా జట్టు : సెమీస్ దిశగా దూసుకెళ్తున్న టీమ్ ఇండియా



మన గళం : దక్షిణాఫ్రికా, అక్టోబర్ 24, 2025 మహిళల వన్డే ప్రపంచకప్‌లో టీమ్ ఇండియా అద్భుతమైన విజయాన్ని సాధించింది. న్యూజిలాండ్‌పై జరిగిన కీలక పోరులో భారత మహిళా జట్టు 53 పరుగుల తేడాతో విజయం సాధించింది. బ్యాటింగ్‌లో స్మృతి మంధాన మరోసారి తన ప్రతిభను చాటుకుంది. ఆరంభం నుంచే జట్టు ఇన్నింగ్స్‌ను స్థిరంగా నడిపిస్తూ 96 పరుగులతో మెరిసింది. ఆమెకు తోడు హర్మన్‌ప్రీత్ కౌర్ 62 పరుగులు చేయడం జట్టుకు బలాన్ని ఇచ్చింది. ఈ ఇద్దరి భాగస్వామ్యం భారత్‌కు బలమైన స్కోరు అందించింది. తరువాత బౌలింగ్ విభాగంలో రెణుకా సింగ్, దీప్తి శర్మ అద్భుత ప్రదర్శన కనబరిచారు. రెణుకా తన వేగం, లైన్ అండ్ లెంగ్త్‌తో కివీస్ బ్యాటర్లను ఇబ్బందికి గురి చేసింది. మరోవైపు దీప్తి స్పిన్ బౌలింగ్‌తో మధ్యలో కీలక వికెట్లు తీసి మ్యాచ్ గెలుపుకు దారి వేసింది. న్యూజిలాండ్ బ్యాటర్లు సవాలు చేయడానికి ప్రయత్నించినా, భారత్ బౌలర్లు క్రమశిక్షణతో బౌలింగ్ చేయడం వల్ల వారు నిలదొక్కుకోలేకపోయారు. ఈ విజయంతో భారత జట్టు సెమీఫైనల్ అవకాశాలను దాదాపుగా ఖరారు చేసుకుంది. గత మ్యాచ్‌లో ఇంగ్లండ్‌పై ఓటమి తర్వాత వచ్చిన ఈ విజయంతో జట్టులో మళ్లీ నమ్మకం పెరిగింది. కప్తెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ మాట్లాడుతూ, "జట్టు కలసికట్టుగా ఆడింది. ఈ విజయంతో మా ఆత్మవిశ్వాసం మరింత పెరిగింది" అని తెలిపింది. ఇప్పుడు జట్టు తదుపరి మ్యాచ్‌లో ఆస్ట్రేలియాను ఎదుర్కోనుంది. ఆ మ్యాచ్ ఫలితం ఫైనల్‌లోకి అడుగుపెట్టే అవకాశాలను నిర్ణయించనుంది.

## 5,000 పరుగుల మైలురాయిని దాటిన స్మృతి మంధాన



మన గళం : ముంబై : అక్టోబర్ 24, 2025 : భారత స్టార్ బ్యాటర్ స్మృతి మంధాన మరో మైలురాయిని అధిరోహించింది. మహిళల వన్డేల్లో 5,000 పరుగుల మార్క్ దాటిన అత్యంత పిన్న వయస్కురాలిగా కొత్త రికార్డు సృష్టించింది. ముంబైలో బంగ్లాదేశ్‌తో జరిగిన వన్డే సిరీస్ రెండో మ్యాచ్‌లో ఈ ఘనత సాధించిన ఆమె ప్రపంచ మహిళా క్రికెట్‌లో ప్రత్యేక స్థానం సంపాదించింది. మ్యాచ్‌లో స్మృతి అద్భుత ఫామ్‌లో కనిపించింది. తొలి ఓవర్ల నుంచే బౌండరీలు, సిక్స్‌లతో దూకుడు ప్రదర్శించింది. 78 బంతుల్లో 91 పరుగులు చేసి జట్టుకు విజయం అందించింది. ఆమెతో పాటు జెమిమా రోడ్రిగ్స్ 52 పరుగులు చేసి అద్భుతంగా ఆడింది. వీరిద్దరి భాగస్వామ్యం భారత జట్టుకు ఘనమైన విజయం అందించింది. స్మృతి మంధాన ఈ విజయంతో పాటు మరో రికార్డును కూడా సాధించింది ు మహిళల వన్డేల్లో భారత్ తరఫున 15వ శతకం సాధించిన ఆటగాళ్ల జాబితాలో ఆమె మూడో స్థానంలోకి చేరింది. ప్రస్తుతం ఆమె కంటే ముందున్నవారు మిథాలీ రాజ్, హర్మన్‌ప్రీత్ కౌర్ మాత్రమే. మ్యాచ్ అనంతరం స్మృతి మాట్లాడుతూ, "ఈ మైలురాయి నాకు ఎంతో గర్వకారణం. చిన్నప్పటి నుండి నా కల ఇదే ు భారత జెర్సీలో నిలకడగా ఆడడం. జట్టు విజయమే నా ప్రధాన లక్ష్యం" అని తెలిపింది. ఆమె రికార్డు సాధనపై మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ ట్వీట్ చేస్తూ, "స్మృతి, నీ ప్రయాణం దేశానికి ప్రేరణగా ఉంది" అని పేర్కొంది. ఈ విజయం ద్వారా భారత్ సిరీస్‌ను 2%–%0తో కైవసం చేసుకుంది. చివరి వన్డేలో బంగ్లాదేశ్ 'ఆనర్ సేవ్' కోసం ఆడనుంది.

## వరుసగా రెండు డక్స్ - విరాట్ కోహ్లీ ఫామ్‌పై ఆందోళన

మన గళం :దక్షిణాఫ్రికా, అక్టోబర్ 24, 2025 : టీమిండియా స్టార్ బ్యాట్స్‌మన్ విరాట్ కోహ్లీ మరోసారి ఆందోళనకరంగా ఫామ్ కోల్పోయాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన మూడో వన్డేలో కోహ్లీ మరోసారి డక్ అవుట్ కావడంతో అభిమానులు నిరాశకు గురయ్యారు. వరుసగా రెండు మ్యాచ్‌లలో కూడా పరుగులు సాధించలేకపోవడం అతని కెరీర్‌లో అరుదైన సంఘటనగా నిలిచింది. ఒకప్పుడు మ్యాచ్ విన్నర్‌గా పేరు తెచ్చుకున్న కోహ్లీ ఈ సిరీస్‌లో రన్ సాధించడంలో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాడు. మొదటి వన్డేలో కేవలం రెండు బంతుల్లోనే అవుట్ అవ్వగా, రెండో మ్యాచ్‌లో స్పిన్ బౌలర్ మహారాజ్ వేసిన డెలివరీకి ఎల్బీడబ్ల్యూ అయ్యాడు. ఈసారి కూడా లాంగ్ ఆన్ వద్ద క్యాచ్ ఇవ్వడంతో అభిమానులు నిరాశ వ్యక్తం చేశారు. సీనియర్ ఆటగాడైన కోహ్లీ ఆడిన ప్రతి షాట్‌లో ఆత్మవిశ్వాసం లేకపోవడం స్పష్టంగా కనిపించింది. మాజీ ఆటగాడు, కోచ్ రవిశాస్త్రి మాట్లాడుతూ, "విరాట్ చాలా ప్రతిభావంతుడైన ఆటగాడు. కానీ ప్రస్తుతం అతను ఫామ్ లోపంతో బాధపడుతున్నాడు. పోటీ తీవ్రంగా ఉన్నప్పుడు తిరిగి రాణించాలంటే వెంటనే ఆత్మవిశ్వాసం తెచ్చుకోవాలి" అని వ్యాఖ్యానించాడు. టీమ్ మేనేజ్‌మెంట్ కోహ్లీకి విశ్రాంతి ఇవ్వాలా లేదా తదుపరి సిరీస్‌లో కొనసాగించాలా అన్నదానిపై చర్చిస్తోంది.



అభిమానులు మాత్రం, "మా హీరో తిరిగి రావాలి, మళ్లీ పాత కోహ్లీలా ఆడాలి" అంటూ సోషల్ మీడియాలో మద్దతు వ్యక్తం చేస్తున్నారు.

## బంగ్లాదేశ్‌పై ఘనవిజయం - సెమీఫైనల్‌లోకి దూసుకెళ్లిన ఆసీస్ మహిళా జట్టు

మన గళం : విశాఖపట్నం, అక్టోబర్ 24, 2025 : ఆసీస్ మహిళా క్రికెట్ జట్టు మరోసారి తన ఆధిపత్యాన్ని చాటుకుంది. బంగ్లాదేశ్‌తో విశాఖపట్నంలో జరిగిన వన్డే మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 10 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ విజయం ద్వారా ఆసీస్ జట్టు మహిళల వన్డే ప్రపంచకప్ సెమీఫైనల్‌కు అర్హత సాధించింది. బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ ఆ జట్టు ప్రదర్శన అద్భుతంగా నిలిచింది. ముందుగా బంగ్లాదేశ్ బ్యాటర్లు ఆస్ట్రేలియా బౌలర్లను ఎదుర్కోవడంలో విఫలమయ్యారు. మెగన్ షట్, జెస్సా జొనాసెన్, ఎలిస్ పెర్రీల మాంత్రిక బౌలింగ్‌కు బంగ్లాదేశ్ టాప్ ఆర్డర్ కూలిపోయింది. మొత్తం జట్టు కేవలం 124 పరుగులకే ఆలౌట్ అయ్యింది. అనంతరం ఆస్ట్రేలియా ఓపెనర్లు ఎలీన్ హీలీ, బెత్ మూనీ దూకుడు ప్రదర్శించారు. వీరిద్దరూ నిష్క్రమణ లేకుండా జట్టును విజయం వైపు నడిపించారు. బెత్ మూనీ అర్ధ శతకంతో మెరిసింది. మరోవైపు హీలీ తన కౌశలాన్ని చూపిస్తూ కేవలం 45 బంతుల్లో 60 పరుగులు సాధించింది. ఈ విజయంతో ఆస్ట్రేలియా పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలోకి ఎగబాకింది. టోర్నమెంట్‌లో ఇప్పటివరకు ఓటమి లేకుండా కొనసాగుతున్న ఏకైక జట్టుగా రికార్డు సాధించింది. కెప్టెన్ అలీసా హీలీ మాట్లాడుతూ, "మేము ఈ స్థాయిలో ఉండటానికి చాలా



కష్టపడ్డాం. ప్రతీ మ్యాచ్‌లో జట్టు ఒక్కటిగా పోరాడుతోంది. ఇది మా కృషికి ఫలితం" అని తెలిపింది. ఇప్పుడు సెమీఫైనల్‌లో భారత్ లేదా ఇంగ్లండ్‌తో తలపడే అవకాశముంది.

## హార్దిక్ పాండ్యా తిరిగి ముంబై ఇండియన్స్‌లోకి - గుజరాత్ కెప్టెన్సీ షుభ్‌మన్ గిల్ వైపు

మన గళం : అహ్మదాబాద్ : అక్టోబర్ 24, 2025 : ఐపీఎల్ 2025 సీజన్ కోసం జరిగే మినీ వేలానికి ముందు గుజరాత్ టైటాన్స్ జట్టులో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. జట్టు మేనేజ్‌మెంట్ తమ మాజీ కెప్టెన్ హార్దిక్ పాండ్యాను విడుదల చేస్తూ, కొత్త నాయకత్వాన్ని స్వీకరించబోతున్నట్లు ప్రకటించింది. హార్దిక్ తిరిగి ముంబై ఇండియన్స్ జట్టులో చేరబోతున్నాడని క్రికెట్ వర్గాలు ధృవీకరించాయి. గుజరాత్ జట్టును 2022లో మొదటిసారిగా ఐపీఎల్‌లో ఆడించి, ఆ సీజన్‌లోనే టైటిల్ గెలిపించిన కెప్టెన్‌గా హార్దిక్ పేరు గిన్నిస్‌లో నిలిచింది. అయితే గత సీజన్‌లో గాయం కారణంగా కొంతకాలం బయట ఉండటం, జట్టు ప్రదర్శనలో తగ్గుదల రావడం కారణంగా మేనేజ్‌మెంట్ కొత్త మార్గం ఎంచుకుంది. కొత్త కెప్టెన్‌గా షుభ్‌మన్ గిల్‌ను నియమించే అవకాశం ఉన్నట్లు సమాచారం. హార్దిక్ ముంబై ఇండియన్స్‌లో తిరిగి చేరడంతో రోహిత్ శర్మ%–%హార్దిక్ కాంబినేషన్ మరోసారి ఐపీఎల్ వేదికపై కనబడనుంది. ఇది అభిమానుల్లో ఉత్సాహం రేకెత్తించింది. గుజరాత్ ఫ్రాంచైజీ అధికార ప్రతినిధి మాట్లాడుతూ, "హార్దిక్ చేసిన సేవలు మాకు ఎంతో విలువైనవి. కానీ ఇప్పుడు కొత్త దిశగా ముందుకెళ్లాలనుకుంటున్నాం" అన్నారు. ముంబై ఇండియన్స్ మేనేజ్‌మెంట్ కూడా హార్దిక్ రాకపై సంతోషం వ్యక్తం చేసింది. "అతను మా కుటుంబంలో తిరిగి చేరుతున్నాడు. అతని నాయకత్వం, ఆల్‌రౌండ్ సామర్థ్యం మాకు బలాన్ని ఇస్తుంది" అని ముంబై



ఫ్రాంచైజీ ట్వీట్ చేసింది. ఈ మార్పుతో 2025 ఐపీఎల్ సీజన్ మరింత ఉత్కంఠభరితంగా మారింది.

## రాంచీలో భారత్ ఘనవిజయం - గిల్ శతకం, అశ్విన్ మ్యాజిక్‌తో ఇంగ్లండ్‌పై ఆధిక్యం

మన గళం : రాంచీ: అక్టోబర్ 24, 2025 : భారత్ – ఇంగ్లండ్ మధ్య జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో టీమిండియా 2–1 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. రాంచీ వేదికగా జరిగిన నాలుగో టెస్ట్‌లో భారత్ అద్భుత ప్రదర్శనతో ఇంగ్లండ్‌పై ఏకపక్ష విజయం సాధించింది. మొదటి ఇన్నింగ్స్‌లో 325 పరుగులు చేసిన భారత్, రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్‌ను కేవలం 174 పరుగులకే ఆలౌట్ చేస్తూ మ్యాచ్‌ను ఇన్నింగ్స్ తేడాతో గెలుచుకుంది. బ్యాటింగ్‌లో యంగ్ టాలెంట్ శుభ్‌మన్ గిల్ అద్భుత శతకంతో మెరిసాడు. అతను 142 పరుగులు సాధించి జట్టుకు బలమైన పునాది వేశాడు. రోహిత్ శర్మ 67 పరుగులు, రవీంద్ర జడేజా 54 పరుగులు చేయడంతో స్కోరు గణనీయంగా పెరిగింది. బౌలింగ్‌లో రవిచంద్రన్ అశ్విన్ తన స్పిన్ మాంత్రికతను మరోసారి చాటుకున్నాడు. అతను 8 వికెట్లు తీయడం ద్వారా ఇంగ్లండ్ బ్యాటర్లను చిత్తు చేశాడు. ఇంగ్లండ్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 248 పరుగులు చేసినా, రెండో ఇన్నింగ్స్‌లో పూర్తిగా కుప్పకూలింది. జో రూట్, బెన్ స్టోక్స్ తప్ప ఇతర బ్యాటర్లు నిలదొక్కుకోలేకపోయారు. అశ్విన్, కుల్దీప్ యాదవ్ బౌలింగ్ జంట ఇంగ్లండ్ టాప్ ఆర్డర్‌ను పూర్తిగా కట్టడి చేసింది. మ్యాచ్ అనంతరం కెప్టెన్ రోహిత్ శర్మ మాట్లాడుతూ, "ఇది జట్టు కృషి ఫలితం. మా బౌలర్లు అద్భుతంగా ఆడారు. గిల్ ఇన్నింగ్స్ మాకు విజయం పునాది వేసింది" అని అన్నారు. ఈ విజయం



తర్వాత భారత్ సిరీస్‌ను 3–1తో కైవసం చేసుకునే అవకాశాలు మరింత పెరిగాయి.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310